గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 137, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, శనివారం - 23- జూన్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## కిమ్ ను కారులో తిప్పిన పుతిన్.. వీడియో ఇదిగో!

పక్కన కిమ్ ను కూర్చోబెట్టుకుని కారు నడిపిన రష్యా ప్రెసిడెంట్
లగ్జరీ కారును నార్త్ కొరియా సుప్రీం లీడర్ కు బహుమతిగా ఇచ్చిన పుతిన్
వీడియో రిలీజ్ చేసిన రష్యా అధికారిక మీడియా

నేషన్ డెస్క్: ఉత్తర కొరియా సుప్రీం లీడర్ కిమ్ జోంగ్ ఉన్, రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ లు సరదాగా కారులో ప్రయాణించారు. పుతిన్ డ్రైవింగ్ చేస్తుండగా పక్కనే కూర్చుని కిమ్ నవ్వుతూ మాట్లాడుతున్న వీడియోను




## చైనా అభ్యంతరాలను ఖాతరు చేయని ప్రధాని మోదీ!

దలైలామాతో అమెరికా చట్టసభసభ్యుల బృందం సమావేశం
ఈ సమావేశంపై చైనా తీవ్ర అభ్యంతరం
అనంతరం, అమెరికా బృందంతో మోదీ భేటీ
చైనా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా ఖాతరు చేయని వైనం

ఢిల్లీ: చైనా అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ.. దలైలామాతో సమావేశమైన అమెరికా చట్టసభ సభ్యుల బృందంతో గురువారం భేటీ అయ్యారు.

## బొగ్గు గనుల వేలం...

### సింగరేణి ఉద్యోగులకు కిషన్ రెడ్డి హామీ




- బొగ్గు గనుల వేలంతో రాష్ట్ర ప్రభుత్వాలకూ లబ్ధి ఉంటుందని వెల్లడి
- ఉద్యోగులు, కార్మికులకు నష్టం జరగకుండా చూస్తామన్న కేంద్రమంత్రి
- ఆదాయం కోసమే బొగ్గు గనులను వేలం వేయడం లేదని స్పష్టీకరణ

హైదరాబాద్,: బొగ్గు గనుల వేలంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల విమర్శల నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి




బీఆర్ఎస్ కు షాకిచ్చిన పోచారం..
ఇంటిముందు నేతల ఆందోళన
రైతుల కష్టాలు తీరాలనే కాంగ్రెస్ లో చేరుతున్నట్లు పోచారం ప్రకటన
తమ నేతలను భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారన్న హరీశ్ రావు

తెలంగాణ: బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి షాకిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

# రైతులకు శుభవార్త..

# రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్..

## రాష్ట్ర కేబినెట్ భేటీ.. రైతుల హర్షం..

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రుణాల మాఫీకి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రుణమాఫీకి కటాఫ్ నిర్ణయించింది. డిసెంబర్ 9వ తేదీని రుణమాఫీ కటాఫ్ తేదీగా ఏకగ్రీవ తీర్మానం చేసింది రాష్ట్ర కేబినెట్. అంతేకాదు.. రుణాలన్నింటినీ ఏకకాలంలో మాఫీ చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 9, 2023 ముందు నాటికి తీసుకున్న రుణాలన్నింటినీ ఒకే విడతలో మాఫీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 47 లక్షలకు పైగా మంది రైతులకు ఊరట లభించనుంది. ఎన్నికల హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో రుణామాఫీలు చేస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉండటం కారణంగా ఆలస్యమైంది. ఇప్పుడు ఎన్నికల కోడ్ లేకపోవడంతో రుణాల మాఫీపై స్పీడ్ పెంచింది సర్కార్. ప్రధానంగా ఆగస్ట్ 15 లోపు రైతు రుణాలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటన మేరకు.. ప్రభుత్వం స్పీడ్ పెంచింది.

రాష్ట్ర కేబినెట్ భేటీ..




రైతు రుణాల మాఫీ ప్రధానంశంగా రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం నాడు భేటీ అయ్యింది. ఈ భేటీలో రైతు రుణమాఫీ ఎలా చెయ్యాలి. దశల వారీగా చేయాలా ఒకేసారి చేయాలా అర్హులు ఎవరు ఎవరి రుణాలు మాఫీ చేయాలి అంశాలపై కూలంకశంగా చర్చించారు. అనంతరం.. రైతు రుణమాఫీని ఏకకాలంలో చేయాలని తీర్మానం చేశారు.

## కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు తెలంగాణ సక్సెస్‌ఫుల్ మోడల్‌గా నిలిచిందని 'ది ఎకనమిస్ట్' పేర్కొంది




- తెలంగాణ మోడల్ అంటూ ఎకనమిస్ట్ మ్యాగజైన్ కథనాన్ని ట్వీట్ చేసిన కేటీఆర్
- పదేళ్లలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించిందన్న కేటీఆర్
- అభివృద్ధి యజ్ఞాన్ని కాంగ్రెస్ ముందుకు తీసుకుపోవాలని సూచన

## ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన ద్వారకా తిరుమలరావు




సీనియారిటీ రేసులో ముందున్న ద్వారకా తిరుమలరావు
ఏపీ కొత్త డీజీపీగా నియామకం
మంగళగిరిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సంతకం చేసి చార్జ్ తీసుకున్న వైనం

## తెలంగాణలో మూడురోజుల పాటు భారీ వర్షాలు




ఉపరితల ఆవర్తన ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడి
శనివారం పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ
గంటకు 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని హెచ్చరిక

- సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి
- 'జనగణమన' గేయంతో సభ ప్రారంభం
- చంద్రబాబును ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న పవన్ కల్యాణ్
- ముభావంగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్ జగన్
- జగన్ తర్వాత ప్రమాణం చేసిన ఎమ్మెల్యేలు

### తొలుత చంద్రబాబు.. మంత్రుల తర్వాత జగన్..

# శాసనసభలో ప్రమాణ స్వీకారం




అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి హోదాలో సభలో అడుగుపెట్టిన చంద్రబాబుకు సభ్యులు ఘన స్వాగతం పలికారు. అప్పటికే సభకు చేరుకున్న పవన్.. చంద్రబాబును కలిసి ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. 'నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం గెలిచింది.. గౌరవ సభకు స్వాగతం' అంటూ సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తన స్థానంలో ఆసీనులయ్యాక 'జనగణమన' గీతాన్ని ఆలపించారు. అనంతరం సభ్యులకు ప్రొటెం స్పీకర్ సభా నియమాలు వివరించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

## 'ఉపాధి' నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం కాకుండా పక్కాగా పరిరక్షించాలంటూ ఆదేశాలు
- గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ నిర్వహించాలి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్
- అటవీ సంపద పరిరక్షణ కోసం ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్న పవన్
- మడ అడవుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన




అమరావతి: ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని.. ఇందులో భాగంగా గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించారు.

## కిమ్ ను కారులో తిప్పిన పుతిన్.. వీడియో ఇదిగో!

మొదటి పేజి తరువాయి

పుతిన్ డ్రైవింగ్ చేస్తుండగా పక్కనే కూర్చుని కిమ్ నవ్వుతూ మాట్లాడుతున్న వీడియోను రష్యా అధికారిక మీడియా విడుదల చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ గా మారింది. రష్యాలో తయారైన లగ్జరీ కారు ఆరస్ లిమోసిన్ లో ఇరు దేశాధినేతలు ప్రయాణించారు. నలుపు రంగు ఆరస్ కారు రష్యాలో ప్రెసిడెంట్ అధికారిక వాహనం. ఈ వాహనంలో కిమ్ ను కూర్చోబెట్టుకుని ఓ పార్క్ లో పుతిన్ డ్రైవ్ చేశారు. అనంతరం ఇరువురు నేతలు ఓ భవనంలోకి వెళ్లడం వీడియోలో కనిపిస్తోంది. కాగా, బ్లాక్ కలర్ ఆరస్ కారును పుతిన్ నార్త్ కొరియా సుప్రీం లీడర్ కిమ్ కు బహుమతిగా ఇచ్చినట్లు తెలుస్తోంది. గత ఫిబ్రవరిలోనూ ఇలాంటి కారునే కిమ్ కు పుతిన్ గిఫ్టిచ్చారు. దీంతో రిటర్న్ గిఫ్ట్ గా పుతిన్ కు పంగ్సన్ జాతికి చెందిన రెండు కుక్క పిల్లలను అందించినట్లు సమాచారం. కిమ్ జోంగ్ ఉన్ వాహన ప్రియుడు.. లగ్జరీ కార్లంటే ఆయనకు చాలా ఇష్టం. వివిధ కంపెనీలకు చెందిన లగ్జరీ కార్లను కిమ్ సేకరిస్తుంటారు. అయితే, ఉత్తర కొరియాపై ఐక్యరాజ్య సమితి ఆంక్షల నేపథ్యంలో ఆయా కంపెనీల నుంచి నేరుగా కార్లను కొనడం కిమ్ కు సాధ్యం కాదు. దీంతో తనకు నచ్చిన విదేశీ కారును నార్త్ కొరియాలోకి స్మగ్లింగ్ ద్వారా తెప్పించుకుంటారు. కిమ్ దగ్గర ప్రస్తుతం రష్యాలో తయారైన లిమోసిన్ కార్లతో పాటు వివిధ దేశాలలో తయారైన లగ్జరీ కార్లు మెర్సిడెస్, రోల్స్ రాయిస్, ఫాంటమ్, లెక్సస్ తదితర కార్లు ఉన్నాయి.

## చైనా అభ్యంతరాలను ఖాతరు చేయని ప్రధాని మోదీ!

మొదటి పేజి తరువాయి

దలైలామాతో సమావేశమైన అమెరికా చట్టసభ సభ్యుల బృందంతో గురువారం భేటీ అయ్యారు. మూడోసారి ప్రధానిగా ఎన్నికైన మోదీకి అమెరికా చట్టసభ సభ్యులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామిక దేశంలో భారీ స్థాయిలో అత్యంత పారదర్శకంగా, న్యాయబద్ధంగా ఎన్నికలు జరగడంపై వారు అభినందనలు తెలియజేసినట్టు కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. ఇరు దేశాల మధ్య సంబంధం అత్యంత ప్రభావశీలమైనదని అమెరికా చట్టసభ సభ్యులు వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక ప్రపంచస్థాయి భాగస్వామ్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో ఇరు దేశాలు సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ భాగస్వామ్యం బలపరచడంలో అమెరికా కాంగ్రెస్ పాత్రను కూడా మోదీ కొనియాడారు. చట్టబద్ధమైన పాలన, ప్రజల మధ్య బంధాల పునాదిగా ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధం ఏర్పడిందని వ్యాఖ్యానించారు. అంతకుమునుపు, అమెరికా కాంగ్రెస్ విదేశీ వ్యవహారాల కమిటీ చైర్మన్ మైఖేల్ మెక్కాల్, మాజీ స్పీకర్ నాన్సీ పెలోసీ నేతృత్వంలోని బృందం టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాతో ధర్మశాలలో సమావేశమయ్యారు. అనంతరం, తిరిగొచ్చిన వారికి భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ అమెరికా-భారత్‌ల బంధం దృఢమైనదని అన్నారు. అయితే, తమకు అమెరికా మద్దతు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. మరోవైపు, దలైలామాతో అమెరికా చట్టసభ సభ్యుల సమావేశంపై చైనా భగ్గుమంది. దలైలామా వేర్పాటువాద భావజాలాన్ని మర్చిపోవద్దని హెచ్చరించింది. టిబెట్‌పై తమకు ఇచ్చిన హామీని గౌరవించాలని స్పష్టం చేసింది. టిబెట్ విషయంలో ప్రపంచానికి తప్పుడు సంకేతాలు పంపొద్దని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో మోదీ సమావేశం కూడా చైనాకు ఆగ్రహం తప్పక తెప్పిస్తుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## బొగ్గు గనుల వేలం... సింగరేణి ఉద్యోగులకు కిషన్ రెడ్డి హామీ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్,: బొగ్గు గనుల వేలంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల విమర్శల నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. శుక్రవారం బొగ్గు గనుల వేలాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ వేలంతో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా లబ్ధి చేకూరుతుందన్నారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని వేలం చేపట్టినట్లు తెలిపారు. ఆదాయం కోసమే బొగ్గు గనులను వేలం వేయడం లేదని వివరణ ఇచ్చారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌లో సింగరేణి లాభం పొందేలా ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. త్వరలో ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడుతామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కోరిన అంశాలపై చర్చిస్తామన్నారు.

సింగరేణిని కాపాడుకోవడం అందరి బాధ్యత: జగదీశ్ రెడ్డి

సింగరేణిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి అన్నారు. బొగ్గు గనులను వేలం వేయడం అంటే సింగరేణికి ఉరి వేయడమేనని వ్యాఖ్యానించారు. అంతకుముందు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కూడా బొగ్గు గనుల వేలంపై మాట్లాడారు. సింగరేణికి కొత్త బొగ్గు గనులు కేటాయించాల్సి ఉందన్నారు. సత్తుపల్లిలో మూడు, కొయ్యగూడెంలో మూడు గనులు ఉన్నాయని... వాటిని కేటాయిస్తే సింగరేణికి అనువుగా ఉంటుందన్నారు. సింగరేణికి వేలంలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలని కోరుతూ కిషన్ రెడ్డికి ఆయన వినతిపత్రం ఇచ్చారు.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. శుక్రవారం పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వచ్చిన రేవంత్ రెడ్డి.. పోచారంను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని మన్నించి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు పోచారం ప్రకటించారు. అనంతరం రేవంత్ రెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని సీఎం చెప్పారు. రైతుల సంక్షేమానికి పోచారం ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు కూడా పార్టీ మారారు. రైతుల సంక్షేమం కోసమే పార్టీ మారానని, రాజకీయంగా తానేమీ ఆశించట్లేదని పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. గత ఆరు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రైతుల సంక్షేమం కోసం నిజాయతీగా పాటుపడుతోందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా అన్నదాతను ఆదుకునే విషయంలో వెనుకడుగు వేయలేదని ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ నుంచే మొదలైందని ఆయన గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర ప్రగతి, రైతుల ప్రగతి కోసం పనిచేస్తానని వివరించారు.

బీఆర్ఎస్ నేతల ఆందోళన.. హరీశ్ రావు ఫైర్

పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన విషయం తెలిసి బీఆర్ఎస్ శ్రేణులు అక్కడికి చేరుకుని ఆందోళన చేశాయి. లోపల పోచారం, రేవంత్ రెడ్డి మాట్లాడుతుండగా ఇంటి బయట బీఆర్ఎస్ నేతలు నిరసన ప్రదర్శన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు కల్పించుకుని వారిని అక్కడి నుంచి తరలించారు. కాగా, తమ పార్టీ నేతలను ప్రభుత్వం బెదిరించి, భయపెట్టి పార్టీ మారేలా చేస్తోందంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. విచారణ సంస్థలతో కేంద్రం, బెదిరింపులతో రాష్ట్ర ప్రభుత్వం తమ నేతలను భయాందోళనలకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. దీంతో మరో మార్గంలేక తమ నేతలు పార్టీ ఫిరాయిస్తున్నారని చెప్పారు.

## ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన ద్వారకా తిరుమలరావు

మొదటి పేజి తరువాయి

అమరావతి: సీనియర్ ఐపీఎస్ అధికారి ద్వారకా తిరుమలరావు నేడు ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు విచ్చేసిన ద్వారకా తిరుమలరావుకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన తన చాంబర్ లో సంతకం చేసి, డీజీపీగా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు శంకబ్రత బాగ్చీ, వినీత్ బ్రిజ్ లాల్, రాజకుమారి తదితర సీనియర్ ఐపీఎస్ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ద్వారకా తిరుమలరావు 2021 నుంచి ఇప్పటివరకు ఆర్టీసీ ఎండీగా ఉన్నారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ క్యాడర్ కు చెందిన 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. కర్నూలు జిల్లా ఏఎస్పీగా ఆయన ప్రస్థానం మొదలైంది. జిల్లా స్థాయిలోనూ, రైల్వే, సీఐడీ, సీబీఐ, ఎస్ఐబీ, ఆక్టోపస్, కౌంటర్ ఇంటెలిజెన్స్ తదితర విభాగాల్లోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. సీనియారిటీ ప్రకారం ద్వారకా తిరుమలరావు మొదటి స్థానంలో ఉండడంతో ఆయనను ఏపీ డీజీపీ పదవి వరించింది.

## తెలంగాణలో మూడురోజుల పాటు భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్,: తెలంగాణలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. శనివారం తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఆదిలాబాద్, కొమురం భీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 కిలో మీటర్ల నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరించాయని దీంతో స్వల్పంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. కోస్తా, రాయలసీమల్లోని పలు ప్రాంతాల్లో ఈరోజు వర్షాలు కురుస్తాయన్నారు. అల్లూరి జిల్లా, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించారు. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపారు.

# కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు తెలంగాణ సక్సెస్‌ఫుల్ మోడల్‌గా నిలిచిందని ‘ది ఎకనమిస్ట్’ పేర్కొంది

మొదటి పేజి తరువాయి





తెలంగాణ: మరిన్ని కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ఒక సక్సెస్‌ఫుల్ మోడల్‌గా నిలిచిందంటూ ప్రపంచ ప్రఖ్యాత మ్యాగజైన్ ‘ది ఎకనమిస్ట్’ రాసిన కథనాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు ‘తెలంగాణ మోడల్’ అంటూ కథనాన్ని ఇచ్చింది. ఈ కథనాన్ని కేటీఆర్ ట్వీట్ చేశారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ పదేళ్లలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని, తద్వారా మరిన్ని కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేసేందుకు ఒక సక్సెస్‌ఫుల్ మోడల్‌గా నిలిచిందని పేర్కొందని కేటీఆర్ తెలిపారు. ఇప్పటికైనా పదేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై బురద జల్లడం మానుకొని, అభివృద్ధి యజ్ఞాన్ని ముందుకు తీసుకుపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఒక అభివృద్ధి మోడల్‌గా నిలిచిందన్నారు. కేసీఆర్ గారి పదేళ్ల పాలనలో తెలంగాణ అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని పత్రిక పేర్కొందన్నారు.

మ్యాగజైన్‌లో పేర్కొన్న అంశాలు...

‘తెలంగాణ ఏర్పడిన నాటికి స్థాపిత విద్యుత్ సామర్థ్యం 7.8 గిగావాట్లు కాగా పదేళ్లలో 19.3 గిగావాట్లకు పెరిగింది. ఐటీ ఎగుమతులు 2014 నుంచి 2023 వరకు 9 ఏళ్లలో నాలుగు రెట్లు పెరిగాయి. తెలంగాణ ఐటీ దిగుమతులు ప్రస్తుతం 29 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఐటీ ఉద్యోగాలు దాదాపు మూడు రెట్లు పెరిగి 9, 00,000కి చేరుకున్నాయి. రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలలోపు దేశ జీడీపీ 4.1 శాతం నుంచి 4.9 శాతానికి తెలంగాణ కంట్రిబ్యూషన్ పెరిగింది’ అని పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాత మ్యాగజైన్లు సైతం తెలంగాణ పదేళ్ల ప్రగతి ప్రస్తానాన్ని గొప్పగా కొనియాడుతున్న నేపథ్యంలో, ఇకనైనా కాంగ్రెస్ పాలకులు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై తప్పుడు ప్రచారాలు నిలిపివేస్తారని ఆశిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ సాధించిన అభివృద్ధిని ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు..

# ‘ఉపాధి’ నిధులను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజి తరువాయి



ఇందులో భాగంగా గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ విభాగం అధికారులతో పవన్‌కళ్యాణ్ గురువారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ జరిగే తీరును, పనుల పురోగతి, నిధులు దుర్వినియోగానికి సంబంధించిన కేసుల వివరాలను అధికారులు పవన్‌కు తెలిపారు. పవన్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకుంటేనే సత్ఫలితాలు వస్తాయన్నారు. ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సోషల్ ఆడిట్ పక్కాగా జరగాలని.. గ్రామాల్లో ప్రొటోకాల్‌ను అనుసరించి సోషల్ ఆడిట్ సభలు నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

చిన్నారుల్లో సైన్స్ పట్ల అవగాహన పెంచాలి

గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. గురువారం విజయవాడలో సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖపై జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. వైజ్ఞానిక ప్రదర్శనలు గ్రామ స్థాయి నుంచి నిర్వహించాలన్నారు. రాజమండ్రి ఎస్ఆర్ఎస్‌సీ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న విషయాన్ని అధికారులు పవన్‌కు తెలియజేయగా.. త్వరలో ప్రజలకు అందుబాటులోకి తెద్దామని పవన్ అన్నారు. కాగా, తనకు కేటాయించిన శాఖలపై వరుసగా సమీక్షలు నిర్వహించిన పవన్.. అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించడంతో పాటు రక్షిత మంచి నీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. తుపాన్ల నుంచి తీరాన్ని రక్షించే మడ అడవులపై చర్చించారు.

## రైతులకు శుభవార్త.. రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్..

మొదటి పేజి తరువాయి



దశల వారీగా చేయాలా ఒకేసారి చేయాలా అర్హులు ఎవరు ఎవరి రుణాలు మాఫీ చేయాలి అంశాలపై కూలంకశంగా చర్చించారు. అనంతరం.. రైతు రుణమాఫీని ఏకకాలంలో చేయాలని తీర్మానం చేశారు. అది కూడా ఆగస్ట్ 15 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు.

రైతుల హర్షం..

రైతు రుణాలను ఒకే దఫాలో మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. అయితే, ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని కోరుతున్నారు.

### తొలుత చంద్రబాబు.. మంత్రుల తర్వాత జగన్..

## శాసనసభలో ప్రమాణ స్వీకారం

మొదటి పేజి తరువాయి



అనంతరం ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తన స్థానంలో ఆసీనులయ్యాక ‘జనగణమన’ గీతాన్ని ఆలపించారు. అనంతరం సభ్యులకు ప్రొటెం స్పీకర్ సభా నియమాలు వివరించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సభ నియమాలు పాటిస్తానని మరోమారు ప్రమాణ స్వీకారం చేశారు. దాదాపు సభ్యులందరూ దైవసాక్షిగానే ప్రమాణం చేశారు. మంత్రుల ప్రమాణ స్వీకారం తర్వాత వైసీపీ అభ్యర్థన మేరకు వైసీపీ అధినేత జగన్ ప్రమాణం చేశారు. తొలుత చంద్రబాబునాయుడు తర్వాత జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ ప్రమాణం చేశారు. ఆ తర్వాత వరుసగా అనిత, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, కందుల దుర్గేశ్, ఎన్ఎండీ ఫరూఖ్, బీసీ జనార్దన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఎస్. సవిత, డోలా బాలవీరాంజనేయస్వామి, శ్రీనివాస్ కొండపల్లి, వాసంశెట్టి సుభాష్ ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రుల ప్రమాణ స్వీకారం తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముభావంగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అక్షర క్రమం ప్రకారం ఎమ్మెల్యేలు వరుసగా ప్రమాణం చేశారు. జగన్ ప్రమాణ స్వీకారం ముందు వరకు కోలాహలంగా కనిపించిన సభ.. జగన్ చేస్తున్నప్పుడు నిశ్శబ్దంగా మారిపోయింది.

## ఎన్నికల తర్వాత తొలిసారి సొంత నియోజకవర్గానికి వైయస్ జగన్

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తొలిసారి తన సొంత నియోజకవర్గంలో పర్యటించనున్నారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. జూన్ 22న పులివెందులకు వెళ్లనున్నారు వైఎస్ జగన్. ఉదయం ప్రత్యేక విమానంలో గన్నవరం నుంచి కడపకు చేరుకోనున్నారు. కడప విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో పులివెందులకు పయనం అవుతారు. ఐదు రోజులపాటు పులివెందులలోనే మకాం వేయనున్నారు వైఎస్ జగన్. సోమవారం తిరిగి విజయవాడకు వెళ్లనున్న వైఎస్ జగన్. ఎన్నికల తర్వాత మొట్టమొదటిసారి పులివెందుల నియోజవర్గానికి వైయస్ జగన్ వస్తుండడంతో ప్రాధాన్యత ఏర్పడింది. సీమ జిల్లాల నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నారు. రోజుకో నియోజకవర్గం నేతలు, కార్యకర్తలతో వైసీపీ అధినేత జగన్ సమావేశాలు నిర్వహించనున్నట్టుగా తెలుస్తోంది. అధైర్య పడకండి అండగా ఉంటానని భరోసా ఇచ్చే ప్రయత్నం చేయనున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా, ప్రజల్లోనే ఉండేందుకు వైఎస్ జగన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. ప్రతిపక్ష హోదాలో ఏం చేయాలన్న దానిపై ముఖ్య నేతలతో ఐదు రోజులపాటు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. మళ్లీ ఓదార్పు యాత్రకు వైయస్ జగన్ శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం.

## హైకోర్టు తీర్పుపై పెట్టుకున్న కేజ్రీవాల్ అభ్యర్థన తిరస్కరణ

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు గురువారం ఢిల్లీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. మరికొన్ని గంటల్లో తీహార్ జైలు నుంచి విడుదలవుతారన్న సమయంలో హైకోర్టు రూపంలో మరో షాక్ తగిలింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. అత్యవసరంగా విచారించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. దీంతో ఢిల్లీ కోర్టు తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ పరిణామంతో ఆప్ షాక్‌కు గురైంది. ఇక తీర్పును రిజర్వ్ చేసే వరకు కేజ్రీవాల్‌ను జైలు నుంచి బయటకు వచ్చేందుకు అనుమతించాలని కేజ్రీవాల్ తరపున హైకోర్టును కోరారు. కానీ కేజ్రీవాల్ అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది.

మొత్తం రికార్డులను పరిశీలించాలని కోరుతున్నందున 2-3 రోజుల పాటు ఉత్తర్వులను రిజర్వ్ చేస్తున్నట్లు కోర్టు తెలిపింది. దీంతో తుది తీర్పు వచ్చే వరకు కేజ్రీవాల్ తీహార్ జైల్లోనే ఉండనున్నారు. ఇదిలా ఉంటే ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును ఛాలెంజ్ చేసిన ఈడీ.. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఆధారాలున్నాయని వాదించింది. అయితే ఇరు పక్షాల వాదనలు విన్న ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం తీహార్ జైలుకు తరలించారు. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సుప్రీంకోర్టు.. 21 రోజులు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనంతరం జూన్ 2న తిరిగి తీహార్ జైల్లో లొంగిపోయారు. మొత్తానికి ఇంత కాలానికి గురువారం ఢిల్లీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తే.. కొన్ని గంటల వ్యవధిలోనే హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

### ఆ చట్టాల అమలు వాయిదా వేయండి..

## మోదీకి లేఖ రాసిన దీదీ



కోల్‌కతా: గతేడాది(2023) రాష్ట్రపతి ఆమోదం పొందిన మూడు క్రిమినల్ చట్టాల అమలును వాయిదా వేయాలని కోరుతూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రధాని మోదీకి శుక్రవారం లేఖ రాశారు. సభలో ఎలాంటి చర్చ లేకుండానే వీటిని ఆమోదించారని.. చట్టాలపై మరోసారి సమీక్ష జరపాలని ఆమె తన లేఖలో పేర్కొన్నారు. బ్రిటీష్ కాలం నాటి నేర న్యాయ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా కొత్తగా రూపొందించిన మూడు నేర న్యాయ చట్టాలు ఈ ఏడాది జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు గతంలోనే నోటిఫికేషన్లు జారీ చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న భారతీయ శిక్షాస్మృతి-1860, నేర శిక్షాస్మృతి-1898, భారతీయ సాక్ష్యాధార చట్టం-1872 స్థానంలో భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరిక సురక్షా సంహిత-2023, భారతీయ సాక్ష్య-2023 చట్టాలు దేశమంతా అమలవుతాయని పేర్కొంది. అయితే వీటిపై మమతా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసిన సమయంలోనే మూడు బిల్లులు లోక్‌సభలో ఆమోదం పొందాయని మమత తన లేఖలో పేర్కొన్నారు.”కేంద్రం ఈ మూడు కీలకమైన బిల్లులను ఏకపక్షంగా, ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదించింది. దాదాపు 100 మంది లోక్‌సభ సభ్యులను సస్పెండ్ చేశారు. ఉభయ సభలకు చెందిన మొత్తం 146 మంది ఎంపీలను పార్లమెంటు నుంచి బయటకు పంపి.. బిల్లులను ఆమోదించారు. చట్టాల అమలు తేదీని వాయిదా వేయమని కోరుతున్నా. నూతనంగా ఎన్నికైన పార్లమెంటు సభ్యుల సమక్షంలో ఈ చట్టాలపై సమీక్ష జరపాలి. తద్వారా ఎంపీలు చట్టాల్లో లోపాలపై చర్చించే అవకాశం ఏర్పడుతుంది” అని దీదీ(%ఘీుఎఫ్ఘు దీవఅవతీయవవ%) తన లేఖలో ప్రస్తావించారు.

**చిదంబరంతో సమావేశం..**

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో భాగమైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిదంబరం క్రిమినల్ బిల్లులను పరిశీలించిన వారిలో ఉన్నారు. ఆయన్ని మమతా గురువారం కలిశారు. ఇదే అంశంపై ఆయనతో దీదీ సుదీర్ఘంగా చర్చించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు క్రిమినల్ చట్టాల అంశాన్ని లేవనెత్తనున్నట్లు తెలుస్తోంది. కొత్త చట్టాల అమలును వాయిదా వేయాలనే డిమాండ్‌కు ఇండియా కూటమిపార్టీలు గతంలోనే మద్దతుపలికాయి. కాగా మూడు కొత్త క్రిమినల్ చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర న్యాయ, న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు.

## నిధుల మళ్లింపుపై అధికారులను నిలదీసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అసెంబ్లీ కమిటీ హాల్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష**

**15వ ఆర్థిక సంఘం నిధుల ప్రస్తావన తెచ్చిన పవన్**

**స్థానిక సంస్థలకు ఎందుకు నిధులు ఇవ్వలేదని ఆగ్రహం**

**తనకు వివరాలు అందజేయాలని అధికారులకు ఆదేశాలు**



అసెంబ్లీ కమిటీ హాల్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ 15వ ఆర్థిక సంఘం నిధుల ప్రస్తావన తెచ్చారు. గత ప్రభుత్వ హయాంలో నిధుల మళ్లింపుపై అధికారులను నిలదీశారు. స్థానిక సంస్థలకు నిధులు ఎందుకు ఇవ్వలేదంటూ పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎన్ని నిధులు మళ్లించారో తనకు వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంఘం నిధులు, స్థానిక సంస్థల నిధులు ఎన్ని మళ్లించారో నివేదించాలని స్పష్టం చేశారు. ఇక, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా సీజనల్ వ్యాధుల వ్యాప్తి కట్టడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా అధికారులతో చర్చించారు. విజయవాడ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో డయేరియా ప్రబలడం పట్ల పవన్ సమీక్షించారు. విజయవాడలో తాగునీటి సరఫరాలో లోపాలే డయేరియాకు దారితీసినట్టు పవన్ అభిప్రాయపడ్డారు. సీజనల్ వ్యాధుల కట్టడికి కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# తెలంగాణ మోడల్ స్కూల్

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి....!!

### టీ.ఎం. ఎస్. టి. ఏ. స్టేట్ ప్రెసిడెంట్ భూతం యాకమల్లు ...



మహబూబాబాద్ బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల కు బదిలీలు పదోన్నతలతో ,010 పద్దు ద్వారా వేతనం ,హెల్త్ కార్డ్ లు ,కారుణ్య నియామకాలు తదితర డిమాండ్ లతో కూడిన వినిపత్రాన్ని ఇస్తూ ఈ నెల 7 వ తేదిన ప్రభుత్వానికి నోటీసు అందజేశారు. 23 వరకు సమస్యలు పరిష్కారం కానీ పక్షం లో 24 నుండి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియచేశారు. ఈ నేపథ్యం లో నిరసన కార్యక్రమాల షెడ్యూలు ను ప్రెసిడెంట్ భూతం యాకమల్లు విడుదల చేయడం జరిగింది. జూన్ 24 న నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన జూన్ 25 - 26 బోజన విరామ సమయం లో నిరసన మరియు సి. ఎం. ఓ. విద్యా శాఖ కార్యదర్శి గారికి ట్విట్టర్ లో పోస్ట్ చేయడం. జూన్ 27 న మండల ఎమ్మార్వో/ ఎంఈఓ లకు వినతి పత్రం. జూన్ 28 న జిల్లా కలెక్టర్ / డీఈవో గారికి వినతి పత్రం. జూన్29 న పాఠశాల విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా.

# 23న మహబూబాబాద్ లో ఐఎఫ్ టియు రాష్ట్ర సదస్సు

టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ లేబర్ కోడ్ లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మాణం చేయాలని, కార్మిక ప్రయోజనాలను వారి హక్కులను కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతూ జూన్ 23న మహబూ బాబాద్ లో ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నందున దానిని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎండి.రాసుద్దీన్ పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఐఎఫ్టియు జిల్లా నాయకులు మంచ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాసుద్దిన్ మాట్లాడుతూ భారత కార్మిక వర్గం అనేక సంవత్సరాల పాటు పోరాడి సాధించిన 8గంటల పని దినం, పారిశ్రామిక వివాదాల చట్టం,కార్మిక సంఘాల చట్టం, బోనసు,గ్రాట్యూటీ తదితర అనేక చట్టాలను మోడీ ప్రభుత్వం అధికార%శీ%లోకి వచ్చాక రద్దు చేసిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్నిదేశాలలో 8 గంటల పరిధినం అమలు జరుగుతుందని ఇదే ప్రపంచ కార్మిక దినోత్సవం (మే.డే)కు గుర్తింపుగా ఉందని ఆయన తెలిపారు. అలాంటి 8 గంటల పనిదినాన్ని మోడీ ప్రభుత్వం రద్దుచేసి 12 గంటల పని పెంచడం ద్వారా కార్మికుల రక్త మాంసాలను కార్పొరేట్ సంస్థలు జుర్రుకునేందుకు అవకాశం కల్పించిందని ఇందుకోసం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చారని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలైన బొగ్గు,రైల్వే,ఇన్సూరెన్స్, రక్షణ,స్టీల్,ఎయిర్ ఫోర్టు తదితర అన్ని విభాగాలను మోడీకి బినామీ అయిన అధాని,అంబానీలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. దేశంలో ఖనిజ సంపదలు,వనరులు,పరిశ్రమలు అడవులు,సహజీవనరులన్నిటిని కార్పొరేట్లకు దోచిపెడుతున్న బిజెపి, ఆర్ఎస్ఎస్,మోడీలు దేశద్రోహుల కింద భావించాలని ఆయన విమర్శించారు. కార్మిక హక్కుల రక్షణ కోసం,ఉద్యోగ భద్రత, పరిశ్రమల కోసం,సహజ వనరులు, అడవులు, దేశ సంపదలు కాపాడుకునేందుకు రాష్ట్ర సదస్సులో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఈ సదస్సును అన్ని విభాగాల కార్మికులు జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్ టియు జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాసు, బోడ. మంచా, గుగుతోతు. నాగేశ్వరరావు, బాణోత్. వెంకన్న, రామస్వామి, శంకర్, రాము, జాను, నానుకా,ప్రసాద్, సుదయ్య,తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

### టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ నాయక్



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూలును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా ఈరోజు ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల కోయగూడెంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ నాయక్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ఒకే పాఠశాలలో పనిచేస్తూ,కుటుంబాలకు దూరంగా, సుదూర ప్రాంతాలలో బాధను అనుభవిస్తూ,మనోవేదనకు గురవుతూ విధులను నిర్వహిస్తూ,పదోన్నతులు లేక ఉన్న కేడర్లోనే రిటైర్ అవుతున్న ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ కార్యాలయంలో గత రెండున్నర సంవత్సరాలుగా సర్వీసు రూల్స్ కు సంబంధించిన ఫైలు నేటి వరకు కూడా ఆమోదం పొందకపోవడం తద్వారా బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల కాకపోవడంతో,గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమంపై ఆ శాఖ అధికారులకు ఉన్న శ్రద్ధ ఎటువంటిదో అర్థమవుతుందని అన్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ మరియు లోకల్ బాడీ పాఠశాలల ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదలై పూర్తి కావస్తున్న సందర్భంలో,గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు షెడ్యూల్ విడుదల కాకపోవడంతో ఉపాధ్యాయులు గిరిజన సంక్షేమ శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో బదిలీలు పదోన్నతులకు సంబంధించిన ఫైలు గత రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నప్పటికీ ఆ ఫైలును ముందుకు తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడంలో అధికారులకు శ్రద్ధ లేకపోవడం బాధాకరమని,ఈ విధంగా ఉపాధ్యాయులను మనోవేదనకు గురి చేస్తే ఆ ప్రభావం విద్యార్థుల చదువులపై పడుతుందని,కావున వెంటనే బదిలీలు పదోన్నతుల షెడ్యూలును విడుదల చేయాలని,లేని పక్షంలో రాష్ట్రంలోని అన్ని ఐటిడిఏ కేంద్రాల్లో ఈనెల 24వ తేదీన భారీ ఎత్తున శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఈ.ముత్తయ్య,మండల కార్యదర్శి ఎం.శారద కార్యకర్తలు కె.లాలయ్య,టి.శ్రీనివాసరావు,బి.సైదులు,జె.సామ్య,సిహెచ్.వీరన్న, బి.నాగేశ్వరరావు, సిహెచ్.జానకి, జి.రవికుమార్,జి.భద్రు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలతొ నిరసన



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొయగూడెం ఓసిలో బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు తొలుత కాలరీ మేనేజర్ సౌరబ్ సుమన్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం ఫిట్ సహయ కార్యదర్శి బానోత్ బాలాజీ మాట్లాడుతూసింగరేణి సంస్థ పరిధిలో ఉన్న అన్ని బొగ్గుబ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని తెలంగాణ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గారి వైఖరి మారాలని తెలంగాణ ప్రాంతంలో ఉన్న అతి ముఖ్యమైన, కొంగు బంగారం అయిన సింగరేణి సంస్థ భవిష్యత్తు కొనసాగాలంటే కొత్త గనులు రావడం తప్పనిసరి ఈ గనులను వేలంపాట ద్వారా కాక నేరుగా ప్రభుత్వ సంస్థ అయిన సింగరేకి కేటాయించాలని కోరుతున్నాం మా ప్రాంతంగనులు మాకు ఇవ్వండి అని ఇటీవల వేలం పాటలో పెట్టిన సత్తుపల్లి కోయగూడెం ఓపెన్ కాస్ట్ గనుల వేలంపాటదారులు ఇప్పటివరకు ఆ గనులను చేపట్ట లేదు కనుక వాటిని సింగరేణి సంస్థకు కేటాయించాలని వారు డిమాండ్ చెసారు. 2015లోమైన్స్ అండ్ మినరల్స్ డౌల్వోమెంట్ యాక్టును సవరించ బొగ్గు బ్లాక్ లు అయా అయా రాష్ట్రాలకె చేసుకొనే హక్కులు కల్పించాలని వారు కొరారు ఈ కార్యక్రమంలో నాయకులు వేంకటనరసయ్య,విజయ్ కుమార్, రామకృష్ణ చారి, ఎస్ ఐలయ్య, వెంగళ రవి, ఎల్లబొయిన రంజిత్ కుమార్, శ్రీరాములు,మనోజ్ కుమార్,నాగేశ్వరరావు సంఘీభావం తెలిపిన ఐన్ టీ యూ సి నాయకులు భూక్యా నాగేశ్వరరావు, ఎస్వీ ఎస్ఎన్ రాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మునగ సాగు పై అవగాహన



టేకులపల్లి**(గౌతమ్ న్యూస్ ):** టేకులపల్లి మండలం శుక్రవారం గంగాపురం గ్రామంలో రైతులకు కలెక్టర్ ఆదేశాల మేరకు మునగ సాగు వలనకలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగినది.రైతులు గత కొన్ని సంత్సరాల నుండివరి సాగు చేయడం వలన పెట్టుబడి లో కానీ దిగుబడి లో కానీ తేడా లేదు కావున రైతులు ఒక ఎకరం లో 36 గుంటల్లో మునగ పంటను 4కుంటల్లో ఫార్మ్ పాండ్ ను వేసుకుంటే గ్రామీణ ఉపాధి హామీ కింద ఫార్మ్ పాండ్ అలాగే మునగ మొక్కలు వేసుకోవడానికి గుంతలు తవ్వడానికి ఫండింగ్ ఇస్తామని తెలిపారు. మునగ విత్తనాలు కానీ మొక్కలుకానీ వేసుకోవచ్చు కానీ ఎకరానికి 1000 మొక్కలు ఒక ఎకరానికివేసుకోవాలి ప్రస్తుతం కాలంలో అందరికి పోషక లోపం ఉన్నందున మునగ వేసుకోవడం వల్ల మనగ ఆకు లో పీచుపదార్థాలు, కాల్షియం, ఐరన్ ఉండటం వలన మునగ ఆకును ప్రతి రోజు తీసుకోవడం వలన ఆరోగ్యం మెరుగవుతుందిమునగ గాలికి పడిపోకుండా చుట్టూ టేకు మొక్కలు వేసుకోవాలి కలుపు రాకుండా ముల్చింగ్ షీట్ లను వేసుకోవాలి.ఎకరానికి ఒక లక్ష నుండి నాలుగు లక్షల వరకు ఆదాయం వస్తుంది రేటు పడిపోయినప్పుడు కాయలు అలాగే ఉంచితే గింజలనుంది నూనె వస్తుంది నూనె 50 ఎంఎల్ 500 రూపాయలు ధర వస్తుంది అలాగే ఫార్మ్ పాండ్ లో కొర్రమెను చేపలు పెంచడం వలన కేజీ 250 నుండి 400 వరకు ఆదాయం వస్తుందికావున రైతులు మునగ సాగు చేయాల్సిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏడిఏ వాసవి రాణి , ఎంఏఓ , అన్నపూర్ణ ఏఈఓ శ్రావణి రైతులు పాల్గొన్నారు

## అమ్మవార్లకు పంచామృతములతో, వివిధ పండ్ల రసములతో అభిషేక పూజ కార్యక్రమము విశేష అలంకరణ నిర్వహించడం జరిగినది అనంతరము శ్రీ రాజ శ్యామల మూలమంత్ర సహిత రుద్ర యాగము మరియు లక్ష్మీ యాగ పూజ కార్యక్రమం నిర్వహించరు





నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** నందిగామ మునిఏటి తీరమున పల్లగిరి గట్టుపై ప్రతి శక్తి నిలయంలో వేంచేసి యున్న శ్రీ కనకదుర్గ, శ్రీ కనకమహాలక్ష్మి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవార్ల తొమ్మిదవ వార్షికోత్సవ మహోత్సవముల సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి శ్రీ రాజ శ్యామల సహిత రుద్రయాగ పూజ కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజు ఉదయము శ్రీ అమ్మవార్లకు పంచామృతములతో, వివిధ పండ్ల రసములతో అభిషేక పూజ కార్యక్రమము విశేష అలంకరణ నిర్వహించడం జరిగినది అనంతరము శ్రీ రాజ శ్యామల మూలమంత్ర సహిత రుద్ర యాగము మరియు లక్ష్మీ యాగ పూజ కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమములను ఆలయ అర్చకులు యనమదల రాజేష్ శర్మతో పాటుగా య నమదల శివ సాయి దీక్షితులు మరియు అఖిల్ శర్మ తదితర బృంద ఆధ్వర్యంలో వేదోక్తంగా నిర్వహించటము జరిగినది కార్యక్రమముల అనంతరము తీర్థప్రసాద వినియోగము జరిగినది ఈ కార్యక్రమంలో పలు గ్రామాలనుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం జరిగినది

## నిత్యం యోగా చేయండి - ఆరోగ్యంగా ఉండండి

### బయ్యారం-ఎస్ఐ మౌలానా, గార్ల ఎస్ఐ జినత్ కుమార్





బయ్యారం**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులతో కలిసి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ ఉద్యోగులందరూ వివిధ యోగ ఆసనాలను ఎస్ఐ మౌలానా. గార్ల ఎస్ఐ జినత్ కుమార్ ఆధ్వర్యంలో ఆసనాలు వేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఎస్ ఐ లు లు మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా ఒత్తిడిని నివారిస్తుందని అన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ యోగా విశిష్టతను గుర్తించి యోగ పట్ల అవగాహన కల్పిస్తున్నాయి అన్నారు. ఉద్యోగులందరూ రోజులో కొంత సమయం యోగా, వ్యాయామమునకు కేటాయించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. యోగాతో క్రమశిక్షణ కూడా మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల, బయ్యారం పోలీస్ స్టేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి



మెట్పల్లి**(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలని ఏబీవీపీ మెట్టుపల్లి జాయింట్ సెక్రెటరీ మారుతి డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల ప్రారంభమైనప్పటికీ విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన చేతకానితనమని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు . అలాగే ఈ రాష్ట్రంలో లిక్కర్ కి మంత్రి ఉన్నాడు కానీ విద్యాశాఖ కి మంత్రి లేదు అని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ అభి వెంకట్ .ప్రణీత్ .వినయ్. తదుపరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** టేకులపల్లి మండలంలోని 9 మైల్ తండా పరిధిలోని పత్తి పంటలను శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వ్. బాబురావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ 60 నుండి 75 శాతం వర్షపాతం నమోదైన తర్వాత 15 నుంచి 20 సెం. మీ లోతు తడిసిన తరువాత రైతులు వర్షా ఆధారితమైన పత్తి పంట, లేదా మొదలైన పంట విత్తనాలను విత్తుకోవాలి అని సూచించారు. పత్తి మొక్కలు ఎర్రబడితే మెగ్నీషియం సల్ఫేట్ ను పిచికారీ చేయాలని సూచించారు. పత్తిలో ఎండు తేగులు గమనించి దాని నివారణకు ఒక లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సిరైడ్ ఐదు గ్రాముల ట్రైకోడెర్మా పొడిని కలుపుకొని ఆ ద్రావణాన్ని మొక్కల మొదలు తడిచేటట్లు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో అన్నపూర్ణ మండల అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## టీ.జీ.టి.టి.డేబ్లు.యూ.ర్.జే.సీ (బాయ్స్ ) దామరవంచ స్కూల్ కు సందర్శించిన,

### జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్.



కురవి **(గౌతమ్ న్యూస్ ):** షెడ్యూల్డ్ కులాల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి సభందించిన విషయాల గురించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. మరియు స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. శుక్రవారం జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, యం. ర్. ఓ. మేడం గారు పాల్గొన్నారు. జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లా షెడ్యూల్డ్ కులాల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యుల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లాలోని గిరిజన గురుకుల పాటశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వారు ఉన్నతంగా చదివి మంచి స్థాయిలో ఉండే విధంగా వారికి కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు సమయానికి అందేలా చూస్తాను అని అన్నారు. అందుకు కమిషన్ తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. విద్యార్థులు ఎవరైతే టాపర్ గా ఉంటారో వారికీ ప్రైజ్ మనీ గా 25000/, సెకండ్ ప్రైజ్ గా 15000/,ఇవ్వడానికి నేను రెడీగా ఉన్నానని, విద్యార్థులతో సమూకంగా తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో స్కూల్ ప్రిన్సిపాల్ ముత్తయ్య, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, కృష్ణ, టీచింగ్ - నాన్ టీచింగ్ స్టాఫ్, పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల శాంతి కళ్యాణ మహోత్సవం జరుగును అనంతరము అన్నసంతర్పణ కార్యక్రమం



నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** శక్తి నిలయంలో జరుగుతున్న శ్రీ రాజ శ్యామల సహిత రుద్రయాగ కార్యక్రమము ఉన్నది రేపు ఉదయం 8 గంటలకు మహా పూర్ణాహుతి జరిపిన తరువాత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల శాంతి కళ్యాణ మహోత్సవం జరుగును అనంతరము అన్నసంతర్పణ కార్యక్రమం కూడా జరుగును



## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ పవారి



నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** బాధ్యతలు స్వీకరించగానే తనదైన శైలిలో స్కూల్ లో పని చెస్తున్న ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకొని ప్రేమ పూర్వకంగా కరచాలనం చేసి తనను తాను పరిచయం చేసుకున్నారు వారితో మాట్లాడుతూ మన హోదాలు వేరైనా మనమంతా ఒక్కటేనని మన కళ్ల ముందు ప్రతి విద్యార్థి భవిష్యత్తు ఉందని వారి ఉన్నతే మన కర్తవ్యమని అలాగే మన సంస్థ యొక్క మనుగడ మనకు ముఖ్యమని అన్నారు విద్యార్థులను ప్రేమగా తమ వైపు తిప్పుకోవాలని ప్రతి విద్యార్థి ఇష్టం గా చదువుకొనెలా చేసే భాద్యత ఉపాద్యాయులదేనని అన్నారు అనంతరం స్కూలు అంతా కలియతిరిగి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు విద్యార్థులు తల్లిదండ్రులు కూడా ఏ అవసరం ఉన్న తనను వెంటనే కాంటాక్ట్ అవ్వమని విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే తనకు తెలియజేయాలని ప్రిన్సిపల్ తెలిపారు గతం కంటే మెరుగ్గా విద్యార్థులకు ఉత్తీర్ణత శాతం పెరిగేలా మంచి ర్యాంకులు వచ్చేలా కృషి చేస్తానని ప్రిన్సిపల్ రమేష్ పవారి తెలిపారు

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ కి ప్రాతినిధ్యం కల్పించండి

## సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి పిలుపు




మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ మండల సమితి సమావేశం మండల సహాయ కార్యదర్శి భానోతు లింగ్య నాయక్ అధ్యక్షతన వీరభవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మహబూబాబాద్ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోవు సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రజల కోసం అనునిత్యం పోరాడే సిపిఐ ప్రతినిధులను గెలిపించాలని బి.అజయ్ సారధి రెడ్డి ప్రజలను కోరారు. కమ్యూనిస్టులు ఎక్కడున్నా ప్రజల కోసం ఉద్యమిస్తారని చట్టసభల్లో ఉంటే ప్రజా సమస్యలపై గళం ఎత్తుతారని అన్నారు చట్టసభల్లో ప్రజలు సిపిఐ ప్రతినిధులను ఎన్నుకుంటే ప్రజలు ఎదుర్కొనే సమస్యలు స్థానిక గ్రామాల్లో మండలాల్లో ఉన్న సమస్యలను ఆయా చట్టసభల్లో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని, మానుకోట ఏరియా ప్రాంతంలో సిపిఐ ఆందోళనలు ప్రజల కోసం చేసిందన్నారు. ఈ ప్రాంతంలో రైతులు కార్మికులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తమ గలమెత్తుతుందన్నారు. మరో కొద్ది రోజుల్లో రానున్న సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల్లో మండలంలో సిపిఐ ప్రతినిధులను గెలిపించి చట్టసభలకు పంపించాలని తద్వారా ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని, నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలన్నీ నిర్వీర్యం చేసిందన్నారు. సర్పంచులకు ఎంపీటీసీలకు అభివృద్ధి నిధులు ఇవ్వకుండా గ్రామాల్లో ఎక్కడి గొంగడి అక్కడే చందంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు ఉందన్నారు. ఆ రోజు నుంచి మొన్నటి శాసనసభ ఎన్నికల వరకు గ్రామాల్లో చైతన్యవంతమైన ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల దోసారు. కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించి స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రజల కోసం పదవులు ఉన్నా లేకున్నా సిపిఐ అనునిత్యం తమ పోరాటం ఈ ప్రాంతంలో కొనసాగిస్తామని బి.అజయ్ సారధి రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్, సహాయ కార్యదర్శి బానోతు లింగ్య నాయక్, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, కొమ్ము నారాయణ, తండ సతీష్, తేజావత్ శ్రీనివాస్, వెంకన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## చింత ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదిలాం చేయడం సిగ్గుచేటు

### 9 ఏళ్ల టిఆర్ఎస్ మేనిఫెస్టో తిరిగేసి చింత చూడాలి.

### ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింహులు.



కొండాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదిలాం చేయడానికి సంగారెడ్డి ఎమ్మెల్యే పూనుకున్నారని ప్రజలు గెలిపించింది అసెంబ్లీలో మాట్లాడటానికి ఆ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి అని ఎస్సీ సెల్ కొండాపూర్ మండల అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. శుక్రవారం ఆయన కొండాపూర్ మండల పరిధిలోని హరిదాసు పూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మహిళలకు ఉచిత బస్సు 500 కే గ్యాస్ సిలిండర్ అందించామన్నారు. ఆగస్టు 15 లోపల రైతులకు రుణమాఫీ చేయడానికి కసరత్తు జరుగుతుందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## శ్రీతేజ ను అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం కలెక్టరేట్ : ఈ నెల 15 నుండి 17 వరకు చత్తీస్గఢ్ రాష్ట్రం భిలాస్పూర్ లో జరిగిన జాతియ యూత్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లొ కారకగూడెం మండలం కొత్తగుడెం కు చెందిన తోలెం శ్రీతేజ హెప్టాత్లోన్ ఈవెంట్ లో తెలంగాణ రాష్ట్రం తరపున ఫల్గుని 4136 పాయింట్స్ సాదించి జాతియ స్థాయి లో తృతియ స్థానాన్ని సాదించి కాంశ్య పతాకాన్ని గెలుపొందిన సందర్బముగా బద్రాద్రి కొత్తగుడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పటెల్ శ్రీ తేజ ను ప్రత్యకంగా అభినందించారు .ఈ సందర్బముగా కలెక్టరు మాట్లడుతూ తన కుడా అథ్లెటిక్స్ డిల్లీ లో ప్రాక్టీసు చేసానని 400 మీటర్లు పరుగుపందెం 53 సెకన్స్ లో పూర్తి చేశానని తన స్మృతలను గురుతు చేసుకున్నారు .అథ్లెటిక్స్ లో బాగ ప్రాక్టీసు చేసి త్వరలో అంతర్జాతియ స్థాయి పతకం సాదించాలని కొరారు .ఈ సందర్బముగా కలెక్టరు జిల్లా క్రీడల అదికారి కె.సంజీవ రావు ను శ్రీతేజ కు అథ్లెటిక్స్ షూస్ అందచేయవలసింది గా ఆదేశించారు .శ్రీతేజ కోచ్ పి .నాగేందర్ ను మరియు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ ను కలెక్టర్ అభినందిచారు .ఈ కార్యక్రమము లొ జిల్లా క్రీడల ఆఫిస్ సూపరింటెండెంట్ ఉదయ కుమార ,తిరుమల రావు పల్గున్నారు .

# ప్రపంచ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అవార్డు గ్రహీత పదవి విరమణ అభినందన సభ





మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జాతీయ ఇందిరా ప్రియదర్శిని అవార్డు గ్రహీత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు గ్రహీత, ప్రపంచ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత, ఇండియా బుక్ ఆఫ్ రికార్డు అవార్డు గ్రహీత, జనం కోసం రికార్డు అవార్డు గ్రహీత చింతకుంట్ల కుమారస్వామి స్కూల్ అసిస్టెంట్ సోషల్ జిల్లా పరిషత్ హై స్కూల్ తాళ్లపూసపల్లి నందు పదవి విరమణ అభినందన సభ ఘనంగా మానుకోట జిల్లా, కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు నిర్వహించారు. తాళ్లపూసపల్లి హైస్కూల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ చింతకుంట్ల కుమారస్వామి పదవి విమరణ అభినందన సభలో మాట్లాడుతు పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, బడుగు బలహీన వర్గాల పిల్లల ఆశాజ్యోతి గిన్నిస్ బుక్ లింకా అవార్డు గ్రహీత చింతకుంట్ల కుమారస్వామి ఈ సమాజానికి ఎంతో సేవ చేశారు. ఆయన శేష జీవితం సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ కుమార్ సార్ చాలా సాదించారు. మనం కుమారస్వామి సార్ ని స్ఫూర్తిగా తీసుకోని ముందుకు పోవాలి. ఆయన తీసుకున్న అవార్డ్స్ చూస్తేనే మనకు తెలియాలి. కుమార్ సార్ బహుముక్క ప్రజ్ఞశాలి, మంచి కవి, ఫోటో గ్రాఫర్, నాటికలు వేపించే వారు, సమాజ సేవకుడు, సలహాదారుడు, క్రీడాకారుడు, ఎడ్యుకేషన్ చానెల్స్ ప్రసారాలలో కూడా పాటలు బోదించేవారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న కుమార స్వామి సార్ కి అభినందనలు తెలుపుతూ, సాల్వా తో సన్మానం చేస్తూ, కుమార స్వామి ఉపాధ్యాయుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ పదవీవిరమణ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, పిఆర్టీయూ అధ్యక్షులు సంక బద్రీనారాయణ, మానుకోట మాజీ ఎమ్ఈఓ నల్ల లింగయ్య, మల్లారెడ్డి, రవికుమార్, గ్రామ పెద్దలు రాహుల రవిచంద్ర రెడ్డి, బానోత్ కిషన్ నాయక్, గోపి కృష్ణ, భూక్యా రాంజీ నాయక్, విష వర్ధన్, డీసీబీ అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్, ప్రముఖ జర్నలిస్ట్, దాసరి ప్రసాద్, గుగులోత్ కిషన్ నాయక్, లక్ష్మ రెడ్డి, ఫరూక్, సత్యనారాయణ, రవిచంద్ర రెడ్డి, వెంకట్రాం నర్సయ్య, ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు ఆరుద్ర వెంకటేశ్వర్లు, సోషల్ శాస్త్రం ఫోరమ్ రాష్ట్ర నాయకులు , బొబ్బిలి రామ్మోహన్, జనార్దన్ రెడ్డి, కాలేరు యాదగిరి, తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారుడు మంగళంపెల్లి రాజ్ కుమార్, కొమరయ్య, దర్గయ్య, దాసు, రవీందర్, వీరస్వామి, ఈమణియల్, తాళ్లపూసపల్లి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పిల్లల తండ్రి తండ్రులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయస్థానంలో ఘనంగా యోగ డే






మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** జూన్ 21 తారీఖు ను అంతర్జాతీయ యోగా దినోత్సవంను కేంద్ర ప్రభుత్వం 2015 లో అధికారికంగా ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లాలోని జిల్లా కోర్టు సముదాయంలోని బార్ కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన యోగా డే కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమారి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ న్యాయవాది కొంపల్లి వెంకటేశ్వర్లు, అదనపు ప్రభుత్వ న్యాయవాది కోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, సూపరిండెండెంట్ అమరేందర్, శ్రీనివాస్ పూస, కోర్టు ఉద్యోగులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉద్యోగులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు చేశారు. ఈ



సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ యోగా అనేది పురాతనం కొన్ని వందల సంవత్సరాల క్రితం భారతదేశంలో ఒక భాగమై ఉందని, ఈ యోగాసనాలు చేయడం వల్ల మన శరీరం తేలికై మనం పనిని ఉత్సాహంతో చేయొచ్చని ప్రతి రోజూ సుమారు ఇరవై నిముషాలైన యోగా చేయడం వల్ల మన శరీరం దృఢంగా ఉండటమే కాకుండా మానసికంగా ఆనందించవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. మన ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు ప్రతి పౌరుడికి యోగ దినోత్సవ శుభాకాంక్షలు, నిత్యం ప్రతిరోజు ఏదో ఒక వృత్తిలో ఉండి బిజీ బిజీగా ఉన్న మన జీవన విధానం అలవర్చుకున్న తరుణంలో మన యొక్క శరీర ఆకృతి మారిపోతున్నందున మన వయస్సు రిత్యా మన శరీరాన్ని ఆరోగ్యంగా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం యోగా గురువులకు శాలువాలతో సన్మానించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ సంధర్భముగా కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయంలో యోగా కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు యోగా కార్యక్రమంలో పాల్గొని అధికారులు మరియు ఉద్యోగులతో కలిసి యోగా ప్రతిజ్ఞ చేసి అనంతరం యోగా చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ గారు మాట్లాడుతూ యోగా దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. యోగా చేయటం వలన శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ప్రశాంతంగా ఉంటుంది అన్నారు. మానసికంగా, ప్రశాంతముగా ఉండటం వలన ఆరోగ్యం, సంక్షేమమే కాకుండా కంపెనీ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత మీద కూడా ప్రత్యేక ప్రభావం చూపుతుందని అన్నారు. ఉద్యోగుల కుటుంబీకులు కూడా యోగా పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. అదే విధముగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్ లలో ఆయా గనుల పిఓ లు, డిపార్ట్మెంట్ అధిపతులు ఉద్యోగులతో కలిసి యోగా చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు ఎస్ఓటు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఎజిఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, డిజిఎం(ఐఈడి) యోహన్, ఐటీ మేనేజర్ శేషశ్రీ, మేనేజర్ ఎన్విరాన్మెంట్ సత్యనారాయణ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి శ్రీనివాస రావు, సీనియర్ పిఓ ఎం. మురళి, సేవ- కో ఆర్డినేటర్ సాగర్, యోగా గురువు మాధురి, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



నల్లబెల్లి**(గౌతమ్ న్యూస్ ):** మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయంలో మండల బిజెపి అధ్యక్షులు బోద్దిరెడ్డి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒత్తిడిని దూరం చేసి మానసిక ఆనందాన్ని శారీరకంగా దూరంగా మార్చే దివ్య ఔషధమే యోగ అని అన్నారు జూన్ 21న నే యోగ దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం జూన్ 21 ఉత్తరార్థ గోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితికి ప్రధాని మోదీ సూచించారు 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకటకు ప్రతిపాదన చేశారు ఈ తీర్మానానికి 1093 మంది ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు అందువలన ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారు ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తడక వినయ్ గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షులు సుదగాని ప్రమోద్ గౌడ్, బూత్ అధ్యక్షులు నాగిరెడ్డి రాజిరెడ్డి ,ఈర్ల నాగరాజు, రవి, మైబు ,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్బంగా మేటుపల్లి పోలీస్ స్టేషన్ లో,యోగ, కార్యక్రమం








మెట్పలి**(గౌతమ్ న్యూస్ ):** శుక్రవారం రోజున అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా, మేటుపల్లి పోలీస్ స్టేషన్ లో, యోగ గురువు శ్రీ. రాజా రత్నాకర్ ఆధ్వర్యంలో యోగ, కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో,మేటుపల్లిCIనవీన్‌సార్,SIచిరంజీవి , సిబ్బంది అందరు పాల్గొన్నారు..

## ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం

### ప్రధాన ఉపాధ్యాయుడు ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతి ఒక్కరికి యోగా ముఖ్యం అని తెలిపారు.




అన్నపురెడ్డిపల్లి**(గౌతమ్ న్యూస్ ):** అశ్వరావుపేట నియోజకవర్గం, అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయుడు ఉండేటి ఆనందకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా



పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు సరిత విద్యార్థలచే యోగసనాలు చేయించారు. ధ్యానం కూడా చేయడం నేర్పించారు. తదనంతరం పాఠశాల ఉపాధ్యాయుడు ఉండేటి ఆనంద కుమార్ మాట్లాడుతూ.. పాఠశాలలో ఇకనుంచి క్రమం తప్పకుండా ధ్యానం, యోగా తరగతులు నిర్వహిస్తామని వారు తెలియపరిచారు. ధ్యానం, యోగా చేయడం ద్వారా మనసిక ఒత్తిడి తగ్గి, విద్యార్థులు కు చదివిన పాఠాలు బాగా గుర్తు ఉంటాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయాకర్ మహదేవన్, సునందరెడ్డి, శాంతకుమరి, రాజ్యలక్ష్మి, బాబురావు, వెంకటేశ్వరరావు, సుజాత, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జటాధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ నిర్వహించిన సూపర్ 20 స్కాలర్షిప్ పరీక్ష లో ప్రతిభ సాధించిన మహబూబాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థిని అనుముల తేజస్విని....!!





మహబూబాబాద్ బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** జటాధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ వారు, రాష్ట్రంలోని ఎస్. ఎస్. సి. పాసయిన విద్యార్థులకు నిర్వహించిన సూపెర్ 20 స్కాలర్షిప్ పరీక్ష లో మహబూబాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థిని అనుముల తేజస్విని ప్రతిభ చాటి , స్కాలర్షిప్ దక్కించుకున్నారు. ఈరోజు జటాధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ బృందం పాఠశాల లో అనుముల తేజస్విని కి స్కాలర్షిప్ కిట్ ప్రిన్సిపాల్ డి. అమరావతి గారి ద్వారా అందజేశారు. ఈ స్కాలర్షిప్ ద్వారా అనుముల తేజస్విని కి రెండేండ్లు ఐఐటి జేఈఈ కు ఆన్లైన్ కోచింగ్ ఉచితంగా ఇవ్వబడుతుంది. తేజస్వినికి ఈ స్కాలర్షిప్ దక్కినందుకు స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం



చేసారు. జటాధరా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, అరుణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద మెరిట్ విద్యార్థులకు సహాయం చేయటమే సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

# అర్బన్ ఉపాధ్యక్షున్ని సన్మానించిన

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హరుణ్

మానుకోట జిల్లా ప్రతినిధి**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ అర్బన్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన




కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 26 వ వార్డు సిగ్నల్ కాలనీకి చెందిన బట్టు దేవ్ సింగ్ ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హరుణ్, బోనగిరి వేణు, 26 వార్డు అధ్యక్షులు బండి వెంకన్న, వంగూరి పరశురాములు, దండెం వెంకన్న, భుక్యా సురేష్, రమణ బోయిన వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం!!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): వనపర్తి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం బీజేవైఎం అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ప్రారంభించారు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చురామ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి హాజరయ్యారు. మాట్లాడుతూ ఈ రోజుయోగా టీచర్ నేషనల్ కోచ్ స్పోర్ట్స్ డిస్టిక్ జనరల్ సెక్రటరీగా సుగుణ యోగా ఇది విధానాలను చూపించారు, యోగా కున్న విశిష్టతను ఆమె చెప్పడం గర్వకారణంగా ఉందని పలువు అభినందించారు,, ఎందుకంటే భారతదేశంలోని యోగ దినోత్సవం దేశ నరేంద్ర మోడీ గారు 10 సంవత్సరాలవుతుంది యోగ అనేది మన యొక్క శరీరం బాగుండాలని ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము సుగుణ ను ఘనంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ ఘనంగా సన్మానించారు, మాజీ కౌన్సిలర్లు సీతారాములు, సుమిత్రమ్మ, కల్పన జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, జ్ఞానేశ్వర్, పట్టణ ఉపాధ్యక్షులు గోవింద్, గోపాల్పేట మాజీ మండల అధ్యక్షులు అరవింద్ రెడ్డి, మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన,బీజేవైఎం కదిరి మధు జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ సాగర్ గోవిందు అరవిందు జ్ఞానేశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు..



## రైటప్: యోగ చేస్తున్న పిల్లలు

ఘనంగా యోగ దినోత్సవం.



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.ఎం. తార ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలతో యోగా చేయించి అవగాహన కల్పించారు. శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రం ఎంపీపీఎస్ పాఠశాలలో పిల్లలకు యోగాపై అవగాహ కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా అనేది శరీరం, మనస్సు, ఆత్మను అనుసంధానించే శాస్త్రం అని. యోగా వలన మంచి ఆరోగ్యకరమైన జీవనశైలిలో యోగాను భాగం చేసుకునేందుకు ప్రయత్నం చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మి, కె. వెంకయ్య, భాస్కరావు, అంగన్వాడీ. సూపర్వైజర్లు అనురాధ, సక్కుబాయి, లక్ష్మి, అంగన్వాడీ టీచర్ భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



మెట్పల్లి (**గౌతమ్ న్యూస్** ): కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజు ధర్మపురి మాజీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు పుట్టినరోజు పురస్కరించుకొని శుక్రవారం రోజున కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు కేక్ కోసి పుట్టినరోజు వేడుకలు కార్యకర్తల తో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్ కౌన్సిలర్ మర్రి సహదేవ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోఆప్షన్ మార్గం గంగాధర్ చర్లపల్లి రాజేశ్వర గౌడ్ పూదారి నర్సాగౌడ్ పిప్పర రాజేష్ మాధవ రెడ్డి ముఖిమ్ షేక్ మహ్మద్ జాకీర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నందిగామ నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





నందిగామ (**గౌతమ్ న్యూస్** ): యన్టీఆర్ జిల్లా నందిగామ రైతు పేట లో నారాయణ ఈ టెక్నో స్కూల్ లో ప్రిన్సిపల్ కుమారస్వామి ఆధ్వర్యంలో యోగ గురుజి సీతారాం విద్యార్థులకు యోగ నేర్పించారు. యోగా గురువు సీతారాం మాట్లాడుతూ సాధన ద్వారా యోగా వస్తుంది, యోగా ద్వారా జ్ఞానం వస్తుంది, జ్ఞానం ద్వారా ప్రేమ వస్తుంది, ప్రేమ ద్వారా ఆనందం వస్తుందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ కుమారస్వామి మాట్లాడుతూ యోగ విద్యార్థులకు మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంచుతుంది. ఇది పిల్లలను పట్టుదలతో, ఓపికగా మరియు వారి లక్ష్యాల కోసం పని చేయడానికి నేర్పుతుంది. ఇది కరుణ, సంపూర్ణత, దాతృత్వం, దృష్టి, బలం మరియు వశ్యతను అభ్యసించడానికి సాధనాలను కూడా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురుజి గాడి పరిస్థితి సీతారాం , ఏజియం.హరీష్ , ఆర్.ఐ.పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమారస్వామి,ఏఓ.మహేష్ , మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జమ్మవరం, వీరులపాడు పాఠశాలలను సందర్శించిన జడ్పిటిసి



నందిగామ (**గౌతమ్ న్యూస్** ): వీరులపాడు మండల జడ్పిటిసి అమర్లపూడి కీర్తీ సౌజన్య జమ్మవరం, వీరులపాడు హై-స్కూల్లను సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన పాఠ్యపుస్తకాలు, బ్యాగ్స్, బూట్లు, ఉచిత యూనిఫాంను తన చేతులమీదుగా అందజేశారు, అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు విద్య పై అవగాహన సందేశాన్ని అందించారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన యూత్ నాయకులు



మానుకోట జిల్లా (**గౌతమ్ న్యూస్** ): శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు, జిల్లా యూత్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి ఆదేశాలనుసారంగా, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు జిల్లా యూత్ నాయకులు అంబేద్కర్ గ్రహం ఆవరణలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మ దహనం అనంతరం జిల్లా యూత్ నాయకులు మాట్లాడుతూ ఈరోజు దేశవ్యాప్తంగా ఎన్.టి.ఏ ద్వారా జరిగిన నీట్ ఎగ్జాంలో అవకతవకల వల్ల 23 లక్షల మంది విద్యార్థులు నష్టపోవడం జరిగింది. అయినా కూడా మోడీ పట్టించుకోకపోవడం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ నీట్స్ స్కాంపై మాట్లాడకపోవడం వలన దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు బలవుతున్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇదేమి పట్టనట్టుగా ప్రాంతీయ పార్టీల అండతో వారి యొక్క కూటమి ప్రభుత్వాన్ని ఏర్పరిచి విద్యార్థుల జీవితాలతోటి చెలగాటం మారుతుందని రానున్న రోజుల్లో ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వాన్ని బిజెపి కార్యాలయాన్ని చుట్టుముడతామని ముందు ముందు ఇలాంటి నిరసనలు కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటంమాడుతుందని మండిపడ్డారు. లంచాలకు అలవాటు పడి లక్షల రూపాయలను తీసుకొని పేపర్ లీకేజీ వెనకాల ఉన్నటువంటి వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే మళ్ళీ దురద గతిలో ఈ యొక్క నీట్ పరీక్ష ని పునరుద్ధరించాలని, డిమాండ్ చేశారు. అసెంబ్లీ అధ్యక్షులు గందశ్రీ శ్రావణ్ భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ రెండు ప్రాంతీయ పార్టీల అండదండలు లేకపోతే శుక్రవారం బీజేపీ ప్రభుత్వం చిత్తుచిత్తుగా ఓడిపోయేదని ఆ యొక్క రెండు పార్టీలు కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి విద్యార్థి భవిష్యత్తు సస్యశ్యామలంగా మారుతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ పుప్పాల కమాలేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి మిట్టకంటి నరేష్ రెడ్డీ, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి జిలుగులు భాస్కర్ యాదవ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనవాత్ రాజేష్ నాయక్, అసెంబ్లీ ప్రెసిడెంట్ గంధశ్రీ శ్రావణ్ కుమార్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గాడిపల్లి చరణ్ కుమార్, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్, టౌన్ ప్రధాన కార్యదర్శి నునవాత్ పవన్ నాయక్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి సాయి తేజ, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, రాంపల్లి నవీన్, కాంగ్రెస్ పార్టీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు దీలిప్, రఘు, పృథ్వీ, సతీష్, గోనె శ్యామ్, సాయి, నరేష్, యూత్ నాయకులు, ఎన్ఎస్ యూఐ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ప్రజా సమస్యల పరిష్కారం!!

# ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంగా ఇటీవల ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతోన ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించే దిశగా అడుగులు ముందుకేసింది, దశాబ్దాల కాలం నుంచి ఈ రాష్ట్రంలో రైతులు ,విద్యార్థులు, మహిళలు, తో పాటు సామాన్య ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ప్రతి జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలు పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రజాపాలన పేరుతోన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది, వారానికి రెండుసార్లు ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తూ వేగవంతంగా పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని ప్రజలు అంటున్నారు, ఈ రాష్ట్రంలో ప్రధానంగా భూ తగాదాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే శాటిలైట్ సర్వే ద్వారా భూముల హద్దులు సర్వేనెంబర్ తో సహా లెక్కలు తీర్చడానికి సిద్ధంగా ఉంది, వీటితోపాటు ధరణిలో నెలకొన్న అనేక సమస్యలు పరిష్కరించేందుకు ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు కూడా జారీ చేసింది, అంతేకాక 2 లక్షల రుణమాఫీ తో పాటు రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ప్రభుత్వం దృష్టికి కేంద్రీకరించింది, ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ట్రిబ్యునల్ కోర్టుల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం వేగవంతంగా చర్యలు తీసుకుంటుంది, వీటితోపాటు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజలకు సేవ చేసే కార్యక్రమం కోసం శ్రీకారం చుట్టింది, రాష్ట్రస్థాయిలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వేల రూపాయల ఖర్చు పెట్టుకుని దూర ప్రాంతానికి ప్రజలు రైతులు రాలేకపోతున్నారని వెంటనే జిల్లా స్థాయిలో ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్లపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు, రెవెన్యూ కార్యాలయంలో జరిగిన భూ తగదాల సమస్యలు రాష్ట్రంలో ప్రధాన సమస్యలుగా మిగిలిపోయాయి, రెవెన్యూ రికార్డులను అన్యాయంగా ఒకరు భూమి ఒకరు పేరు మీద పట్టా చేసినా రెవెన్యూ అధికారులను ఉరశిక్ష విధించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, రెవెన్యూ శాఖను పూర్తిస్థాయిలో పునర్వ్యవస్థీకరించాలని డిమాండ్లు వస్తున్నాయి, ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్రస్థాయిలో ప్రజలు కోరుతున్నారు,

# చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్లు పాషన్న నిర్మించిన సంఘం లో కార్మిక ద్రోహి రాంసింగ్

విప్లవ కార్మిక యూనియన్ ను బలోపేతం చేయాలి.

కార్మిక ద్రోహులను ఎండగట్టాలి.కార్మిక పక్షపాతిగా యూనియన్ ను నడిపిద్దాం.

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ టైల్స్ వర్కర్స్ జాతీయ అధ్యక్షులు మరికుర్తి ఏసు.



బయ్యారం(**గౌతమ్ న్యూస్** ): 40ఏళ్ల క్రితం పెంకు కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు,వేతనా లు సాధించేందుకు కామ్రేడ్ ముఖ్తార్ పాష ఆంధ్రప్రదేశ్ టైల్స్ వర్కర్స్ యూనియన్ ను ఐఎఫ్టి యుకు అనుబంధంగా ఏర్పాటు చేశాడని, ఈ యూనియన్ కార్మిక వర్గ పక్షపాతిగా పనిచేయాలని భావించాడని అలాంటి సంఘం లో పాషన్న పేరు చెప్పుకొని స్వలాభం కోసం కార్మికులకు ద్రోహం చేసేలా మారిన రాంసింగ్ ఎడల మెలుకువగా ఉండాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ టైల్స్ వర్కర్స్ జాతీయ అధ్యక్షులు మరికుర్తి ఏసు కార్మికులకు సూచించారు.పాషన్న ఆశయాల కు అనుగుణంగా యూనియన్ ను నడిపించాలని ఆయన అన్నారు. తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్ టియు) రాష్ట్ర కమిటీ సమావేశం శుక్రవారం మండల కేంద్రంలోని గద్దం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి యూని యన్ అధ్యక్షులు జే.సీతారామయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఏసు మాట్లాడుతూ కామ్రేడ్ ముఖ్తార్ పాష కార్మికుల కోసం యూనియన్ పెట్టడమే కాకుండా అనేక కష్టాలను ఇబ్బందులను ఎదుర్కొన్నాడని , పాషన్నను హత్య చేయాలని అనేక దాడులు జరిగాయని యూనియన్ స్థాపకుడైన ఏపూరి వీరభద్రంపై బాంబులు వేసిన అక్రమ కేసులు, జైలు జీవితాలను వారు అనుభవించారని,ఆటుపోట్లు కష్టాలు ఎన్నైనా గుండెనిబ్బరంతో యూనియన్ లో బహిష్కృత నాయకుడు లాగా బిఆర్ఎస్, కాంగ్రెస్ తదితర పాలకవర్గ పార్టీల నాయకుల కాళ్లపై పడి కేసుల నుండి తప్పించుకోలేదని,కార్మికుల వేతనాలకు 2023లో 10% చేయాలని యూనియన్ రాష్ట్ర కమిటీ (టి టి డబ్ల్యు యు)ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ టైల్స్ వర్కర్స్(ఐ ఎఫ్ టి యు) జాతీయ కమిటీ,ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ నిర్ణయాలు చేసినప్పటికీ యూనియన్ లో రాంసింగ్ కార్మిక ద్రోహిగా మారి యజమానులతో కుమ్మక్కై తక్కువ ఒప్పందం జరిగేలా చేశారని అలాంటి కార్మిక ద్రోహులు ఎంతటి వారైనా కార్మికులు వెలివేయాలని ఆయన అన్నారు.విప్లవ కార్మిక సంఘంలో యాజమాన్య ఏజెంట్లకు స్థానం లేదని కార్మికుల గుర్తించాలని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఏపూరి వీరభద్రం, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి శ్రీధర్, బాలమల్లు, రాజు,పాష, రవీందర్,సోమిరెడ్డి,లింగయ్య, బజారి, నాగేశ్వరరావు ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ను కలసిన

## తెలంగాణ రాష్ట్ర చర్మకారుల సంఘాల జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాదిగ.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): తెలంగాణ రాష్ట్రంలోని చర్మకారుల సమస్యల పై తమతో హైదరాబాద్ లో సమయాన్ని కోరగా ఈ రోజు రాష్ట్ర క్యాబినెట్ సమావేశాల తరువాత చర్మకారుల సమస్యలపై సమయాన్ని కేటాయిస్తానని చెప్పడం జరిగింది. రానున్న సమావేశం లో చర్చించే ముఖ్యమైన అంశాలు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కార్పొరేషన్ చైర్మన్ ల నియామకలలో లీడ్ క్యాప్ చైర్మన్ ని చర్మకారుల కుటుంబలనుండి నిరంతరం చర్మకారుల సమస్యల పై నిరంతరం పోరాడుతున్న వారికే చైర్మన్ పదవి ఇవ్వాలి ఆంధ్ర రాష్ట్రము లో 80వేల మంది చెప్పు డప్పు చర్మకారుల కుటుంబలకు 4000రూపాయలు పెన్షన్ ఇస్తున్నారు, రాష్ట్రము విడిపోయి నాటి నుండి నేటి వరకు ఆంధ్ర రాష్ట్రము లీడ్ క్యాప్ చైర్మన్ డైరెక్టర్ లను నియమించి ఆ సంస్థలకు నిధులు కేటాయించి ఆ సంస్థల భూములను కాపాడటం జరిగింది తెలంగాణ రాష్ట్రము లో కెసిఆర్ పది సంవత్సరముల పాలనా లో మాదిగ చర్మ కారులను లీడ్ క్యాప్ వ్యవస్థను నిర్వీర్యం చేసి మాదిగ చర్మకారుల హక్కులను అస్తిత్వం ఆత్మగౌరవాన్ని సర్వ నాశనం చేసిన కెసిఆర్ పాలనను గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా బుట్ పాలిష్ కార్యక్రమం చేసి కాంగ్రెస్ విజయనికి కృషి చేసిన ఈ రాష్టంలో లక్ష మంది మాదిగ చర్మకారులకూ ఉపాధి కొరకు రాష్ట్రములో ఉమ్మడి పది జిల్లాలో ఉన్న 12లేదర్ పరిశ్రమ భూములలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు 2024 జనవరి 13న కేంద్ర పర్యటనలో భాగంగా ఇండస్ట్రీయల్ కేంద్ర మంత్రి ని కలసి తెలంగాణ లోని కరీంనగర్ జనగామ జిల్లాకు ఒక మెగా లేదర్ పార్క్ మరియు మినీ లేదర్ పార్క్ మంజూరి కోరడం జరిగింది వాటిని తక్షణమే ప్రారంభించాలని వాటి తో పాటు దశల వారీగా అన్ని లేదర్ పరిశ్రమలు నిర్మించాలని రానున్న సమావేశాల్లో ఈ అంశాలను చర్చించాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ఎర్రబెల్లి విజయ, ఉమా మహేశ్వరావు, చంద్రగిరి శ్యామ్, బోగా సైదులు,కనకం మహేష్,కాంపతి వెంకన్న,వడ్డమాని నాగరాజు, వనపర్తి వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధన చేస్తే ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని అనుభవించవచ్చు



### యోగా గురూజీ గాడిపర్తి సీతారాం

నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** నందిగామ రైతు పేట సీఎం రోడ్లో యోగ గురూజీ గాడిపర్తి పర్తి సీతారామారావు ఆధ్వర్యంలో యూనివర్సల్ యోగా సెంటర్ నందు ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం యోగా గురూజీ సీతారాం మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని చెప్పారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు ఉపయోగపడుతుందనీ యోగా గురూజీ గాడిపర్తి సీతారాం తెలిపారు.క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని అనుభవించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించిన

**బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షురాలు, యోగ ట్రైనర్ కొచ్చర్ల కమలా రాణి.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం ప్రకృతి ఆశ్రమం లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, యోగ ట్రైనర్ కమల రాణి ,బుద్ధ భూమి పుస్తకాలను అతిథులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బత్తుల కృష్ణయ్య ,మొక్కల వెంకటయ్య , మొక్కల రాజశేఖర్, యోగ మాస్టర్స్ శ్రీనివాస్ రాజు,రాజేంద్ర ప్రసాద్,సుగుణ రావు,సుమిత్ర దేవి,గడ్డం రాజశేఖర్,పిచ్చయ్య సాగర్ , కె ,హెచ్,ప్రసాద్ గారు,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## వేలాది మంది కార్మికుల జీవితాలతో చెలగాటమా..



### కాంగ్రెస్ పై కేటీఆర్ ఫైర్

తెలంగాణ నేలపై.. సింగరేణి గొంతు కోస్తున్న వేళ.. డిప్యూటీ సీఎం భట్టి గారికి బాధ లేదు..కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారికి రంది లేదు..తెలంగాణ ప్రజలపై ప్రేమ లేదు..సింగరేణి కార్మికులపై అభిమానం లేదు.. ఇద్దరికీ పట్టలేనంత సంతోషం..మాటల్లో చెప్పలేనంత ఆనందం.. చిరునవ్వులు చిందిస్తున్న ఈ చిత్రమే నిదర్శనమని ఆయన ట్విట్టర్ వేదికగా ఫైర్ అయ్యారు. వీరి కుమ్మక్కు కుట్రలకు నిలువెత్తు నిదర్శనం..వేలాది మంది కార్మికుల పొట్టగొట్టి..వందేళ్ల సంస్థ భవిష్యత్తును చీకట్లోకి నెట్టి..పూలబొకేలతో నిస్సిగ్గుగా ఫోటోలకు ఫోజులా..?సిరుల గనికి మరణశాసనం రాస్తూ%౫% చిద్విలాసమా ?వేలాది మంది కార్మికుల జీవితాలతో చెలగాటమా ?ఈ "వేలం" వెర్రి నిర్ణయాల నుంచి.. తెలంగాణ ప్రజల అటెన్షన్ డైవర్షన్ చేసేందుకేనా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికెళ్లి ఈ ఫిరాయింపులు ? అని మండిపడ్డారు.ఆరునెలలైనా గ్యారెంటీలు అమలుచేయలేని.. కి రాగానే తెలంగాణగమైంది .మీ రెండు జాతీయ ని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకు వేసిన పార్టీలఅసమర్థత నుంచి తప్పించుకునేందుకేనా ఈ కుప్పిగంతులు అంటు..తెలంగాణ జాతి ప్రయోజనాలకే గొడ్డలి పెట్టు..సంక్షేమానికి పాతరేసి. ఆగమైంది.బీజేపీ నీతి లేని నిర్ణయాల్లో కాంగ్రెస్ కూడా భా. అభివృద్ధిని పాతాళానికి తొక్కేసి..ఇద్దరూ ఆడుతున్న వికృతక్రీడ ఇది తొమ్మిదేళ్లు కంటికి రెప్పలా కాపాడిన.. తెలంగాణ సహజ సంపదను చెరబట్టినందుకు..కాంగ్రెస్, బీజేపీలను చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని ఎక్స్(ట్విట్టర్) వేదికగా మండిపడ్డారు.

## ఒకే విడతలో మొత్తం 2 లక్షల రూపాయలు రుణమాఫీ



రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు.. 2 లక్షల రూపాయల వరకు రైతు పంట రుణాలను మాఫీ చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. ఒకే విడతలో మొత్తం 2 లక్షల రూపాయలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు ఐదేళ్ల మధ్య కాలంలో తీసుకున్న 2లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేస్తామన్నారు. క్రాఫ్ లోన్ మాఫీ చేయడానికి 31వేల కోట్లు అవసరం అవుతుందన్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అనుకునే విధంగా సాగు రంగాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ హామీ ఇచ్చారు. కొండలు, గుట్టలు, వెంచర్లకు పంట పెట్టుబడి సాయం అందిస్తున్నారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. రైతు భరోసా పథకాన్ని పారదర్శకంగా అందించటానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తామన్నారు సీఎం రేవంత్. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసు రెడ్డి సభ్యులుగా ఉంటారన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సభలో చర్చించి.. నిర్ణయం తీసుకుని, జూలై 15లోపు నివేదిక అందిస్తామన్నారు.

## ప్రియాంకా గాంధీ కోసం బరిలోకి దిగనున్న మమతా బెనర్జీ..



తృణమూల్ కాంగ్రెస్, ఇండియా కూటమి మధ్య సంబంధాలు అంతా సక్రమంగా ఉన్నాయనే బలమైన సంకేతాలు పంపేందుకు మమతా బెనర్జీ సిద్ధం అవుతున్నారు. లోక్ సభ ఎన్నికల ముందు ఇండియా కూటమిలో భాగంగా ఉన్న టీఎంసీ, ఆ తర్వాత బెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేసింది. రాహుల్ గాంధీ ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచారు. అయితే, ఆయన వయనాడ్‌ని వదులుకుని రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా ఉండేందుకు ఇష్టపడ్డారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం వయనాడ్ నుంచి ప్రియాంకాగాంధీని బరిలోకి దించబోతోంది కాంగ్రెస్. అయితే ప్రియాంకాగాంధీ కోసం మమతా బెనర్జీ ఎన్నికల ప్రచారబరిలో నిలవబోతున్నారు. ప్రియాంకా తరుపున దీదీ వయనాడ్ నుంచి ప్రచారం చేయబోతున్నట్లు తెలుస్తోంది. మమతా బెనర్జీ, ప్రియాంకాగాంధీ కోసం ప్రచారం చేయనున్నట్లు టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లో ఇండియా కూటమి సమావేశంలో వారణాసి నుంచి ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నిలవాలనే ఆలోచన తెరపైకి వచ్చింది. 2019 నుంచి కాంగ్రెస్ మదిలో ఈ ఆలోచన ఉన్నప్పటికీ, ఇది సాధ్యం కాలేదు. ఈ ఎన్నికల్లో ప్రియాంకా ఎక్కడ నుంచి పోటీ చేయలేదు. ప్రస్తుతం వయనాడ్ సీటు రాహుల్ గాంధీ వదులుకోవడంతో ప్రియాంకా గాంధీ పోటీకి మార్గం సుగమం అయింది. వయనాడ్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ 3.6 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. పశ్చిమ బెంగాల్‌లోని 42 నియోజకవర్గాల్లో మమతా బెనర్జీ 29 స్థానాలను గెలుచుకుంది.

# కెటిపిఎస్ స్క్రాప్ టెండర్ల అవినీతి.. అక్రమాల నిగ్గు తేల్చేవరకు విశ్రమించను

### విచారణ పూర్తయినంతవరకు కూల్చివేత పనులను ఆపండి.

### కెటిపిఎస్ ప్లాంటును అకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి **(గౌతమ్ న్యూస్ ):** పాల్వంచ: కెటిపిఎస్ స్క్రాప్ టెండర్ల అవినీతి..అక్రమాల నిగ్గు తేల్చేవరకు విశ్రమించనని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల కాలంలో కేటీపీఎస్ ఓ అండ్ ఎం స్క్రాప్ టెండర్, తరలింపు విషయాల్లో వచ్చిన అవినీతి ఆరోపణలు నేపథ్యంలో శుక్రవారం ఓ అండ్ ఎం ,డి డి ప్రాంతాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం సి ఈ చాంబర్లో అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన టెండర్ ప్రక్రియ, విచారణ కమిటీకి అందించిన నివేదికలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోట్ల విలువగల ప్రజాధనం దుర్వినియోగం అయినాయని వస్తున్న వార్తల నేపథ్యంలో సమగ్ర విచారణ చేపట్టి నిజాలను ప్రజలకు ముందు ఉంచాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గత ప్రభుత్వంలో జరిగిన టెండర్ ప్రక్రియ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణకు తలమానికంగా ఉన్న కేటీపీఎస్ లో అవినీతిని సహించేది లేదుని, ప్రజాధనాన్ని కొల్లగొట్టాలని చూస్తే ఉపేక్షించేది లేదుని అన్నారు. టెండర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలు, విచారణ కమిటీ కి ఇచ్చిన నివేదికను అందజేయాలని, త్వరలోనే పూర్తిస్థాయి సమీక్ష ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ అండ్ ఎం , సి ఈ, ఎస్ ఈ,తహీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ స్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమలి సాయిబాబా, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, కేటీపీఎస్ ఏఐటీయూసీ(%ం% 64) రాష్ట్ర కార్యదర్శి డి సుధాకర్, అధ్యక్షుడు మురళీ, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, మాజీ సర్పంచ్ భూక్యా విజయ్, జకరయ్య, ఎస్.కె.పాషా తదితరులు పాల్గొన్నారు.

# యోగాడే, డ్రైడే కార్యక్రమం నిర్వహణ

### యోగా ప్రాముఖ్యత ఆరోగ్యం పై, ప్రభావం వంటి వాటిపై అవగాహన కల్పించారు.

### ఫీవర్ సర్వే పై సమీక్ష నిర్వహించి పలు సలహాలు సూచించారు

### ఇళ్ల యజమానులతో మాట్లాడుతూ ముఖ్యంగా ఇంటి పరిశీల ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలీ

### మండల వైద్యఅధికారి : డాక్టర్ ప్రియాంక



అన్నపురెడ్డిపల్లి **(గౌతమ్ న్యూస్ ):** అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ ప్రియాంక ఆద్వర్యంలో మండల కేంద్రం అన్నపురెడ్డిపల్లి గ్రామం లో శుక్రవారం డ్రైడే కార్యక్రమాం నిర్వహించడం జరిగింది. తదనంతరం శుక్రవారం అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి యోగాసనాలు యోగా ప్రాముఖ్యత - ఆరోగ్యంపై, ప్రభావం వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. అనపురెడ్డిపల్లిలో జరుగుచున్న ఫీవర్ సర్వేపై సమీక్ష నిర్వహించి. పలు సలహాలు, సూచనలు చేయడం జరిగింది.గ్రామంలో ఉన్నటువంటి ఇళ్లను పరిశీలించి ఇళ్ల యజమానులతో మాట్లాడుతూ ముఖ్యంగా ఇంటి పరిశీల ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవలసిన భాద్యత ఇంటి యజమానులదే అన్నారు. అలాగే దోమలు పెరుగుదలను అరికట్టుట వంటి వాటిపై అవగాహనా కల్పించడం జజరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది సి హెచ్ ఓ పుల్లమ్మ, పీ హెచ్ ఎన్ఓ ఇస్తారాణి, హెచ్ ఈ ఓ కృష్ణయ్య, హెచ్ వి సిరారాణి, ఎంపీ యుఏ (పురుషులు) కోటేశ్వరరావు, రాందాసు, ఎం యు హెచ్ పి సోనియా, తదితరులు పాల్గొన్నారు.



# 'ఉక్కు'పాతర.. విశాఖ స్టీల్ ఆస్తుల అమ్మకాలు షురూ

### అధికారం చేపట్టిన 10 రోజుల్లోనే బుద్ధిచూపించిన ఎన్‌డీఏ సర్కార్

### ప్లాంట్‌ను దివాలా సంస్థగా ముద్రవేసే ప్రయత్నం

### గత మార్చి 31కి రూ.4,979.15 కోట్ల ప్రతికూల నికర విలువ ఉన్నట్లు వెల్లడి

### మూలధనం సంక్షోభాన్ని అధిగమించే పేరుతో ఆస్తుల వేలానికి ఏర్పాట్లు

### విశాఖ స్టీల్ ఆస్తుల అమ్మకాలు షురూ

విశాఖపట్నం: ఓ వైపు కేంద్ర గనుల శాఖ మంత్రి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పట్లో జరగదని బాహాటంగా చెబుతుంటే.. మరోవైపు ప్లాంట్‌ని నిర్వీర్యంచేసే పనుల్ని చాపకింద నీరులా చేసుకుంటూపోతున్నారు. వర్కింగ్ క్యాపిటల్ కోసం విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆస్తులను అమ్మకానికి పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. అధికారం చేపట్టిన 10 రోజుల్లోనే ఎన్‌డీఏ సర్కారు.. స్టీల్‌ప్లాంటుపై 'ఉక్కు'పాదం మోపుతున్నట్టు తెలుస్తోంది. స్టీల్‌ప్లాంట్ ఆస్తులు విక్రయించి.. దివాలా సంస్థగా చూపించేందుకు కుయుక్తులు పన్నుతున్నట్లు పరిస్థితులను గమనిస్తే అర్థమవుతోంది. మూలధన సంక్షోభాన్ని అధిగమించే పేరుతో ఆస్తుల వేలానికి ఏర్పాట్లు చేయడాన్ని గమనిస్తే ఈ అభిప్రాయం బలపడుతోంది. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై నగరాల్లో ఉన్న ఖరీదైన భవనాలు, స్టాక్‌యార్డుల విక్రయానికి రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) బోర్డు ఆమోదం తెలిపి... తూతూ మంత్రంగా తుది అనుమతుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది.

#### మూలధన సంక్షోభం పేరుతో..



స్టీల్‌ప్లాంట్ బయట నిరర్థకంగా ఉన్న ఆస్తుల అమ్మకానికి సంస్థ యాజమాన్యం రంగం సిద్ధంచేసుకుంటోంది. మూలధన సంక్షోభాన్ని అధిగమిస్తూ.. పూర్తిస్థాయి ప్లాంట్ నిర్వహణ కోసం సొంతంగా నిధులు సమకూర్చుకునేందుకే ఆస్తుల వేలం ప్రక్రియ షురూ చేసింది. ఇటు ప్రజలు.. అటు ఉద్యోగుల ఆందోళనలు.. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నిరసనలను ఎన్‌డీఏ ప్రభుత్వం ఏమాత్రం ఖాతరు చేయడంలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్‌ప్లాంట్ విక్రయించేందుకు ఉన్న అవకాశాలపైనే దృష్టిసారించింది. రెండ్రోజుల క్రితం కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పట్లో ఉండబోదని స్పష్టంచేశారు. అయినప్పటికీ ఎన్‌డీఏ ప్రభుత్వ చర్యలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ఉన్న ఆస్తులన్నింటినీ విక్రయించేసి.. ప్లాంట్ విలువను శూన్యం చేసేందుకు సిద్ధమవుతోంది. రైతులు, ప్రజలు త్యాగాలు చేసి.. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' నినాదంతో పోరాడి సాధించుకున్న పరిశ్రమ ప్రైవేటీకరణకు శతవిధాలా యత్నిస్తోంది. ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ స్తబ్దుగా ఉన్నా.. తాజాగా విశాఖ ఉక్కు స్థలాల అమ్మకాల వ్యవహారాన్ని మళ్లీ వేగవంతం చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడంతో ప్రైవేటీకరణకు కొంత బ్రేక్ పడింది. ఇప్పుడు ప్రభుత్వం మారిన వెంటనే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కు తగ్గడంలేదు. నిజానికి.. పరిశ్రమకు ప్రత్యేకంగా గనులు కేటాయించి, ఆర్థిక భరోసా కల్పించి కష్టాల నుంచి గట్టెక్కించొచ్చు. సెయిల్‌లో విలీనం చేయడం మరో పరిష్కారం అని తెలిసినా, కేంద్రం ఆ పని కూడా చేయడంలేదు. ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నా ప్రైవేటీకరణకే మొగ్గు చూపుతూ 'విశాఖ ఉక్కు' ఊపిరి తీసేలా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు తెరపైకి తెచ్చిన ఉక్కు స్థలాల అమ్మకం వ్యవహారాన్ని తాజాగా వేగవంతం చేశారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా ఉన్న ఆర్ఐఎన్ఎల్ ఆస్తుల వేలానికి సిద్ధమవుతోంది.

#### బోర్డు సమావేశంలో వేలం అంశం!

ఇదిలా ఉంటే.. ఇటీవల జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆస్తుల విక్రయంపై ప్రధాన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా విశాఖ స్టీల్ మెటీరియల్స్ నిల్వచేయడానికి హైదరాబాద్, చెన్నైలలో స్టాక్‌యార్డుల ఏర్పాటుకోసం కొనుగోలు చేసిన భూములతో పాటు ముంబై, ఢిల్లీ సహా వివిధ ప్రాంతాల్లో ఉన్న భవనాల్ని విక్రయించే అంశాలపై చర్చించినట్లు సమాచారం. దక్షిణాది, పశ్చిమ రాష్ట్రాల స్టీల్ వినియోగదారుల అవసరాల్ని మూడు దశాబ్దాల కాలంగా హైదరాబాద్, చెన్నైలోని స్టాక్‌యార్డులు తీరుస్తున్నాయి. ఇతర మెట్రో ప్రాంతాలతో పోలిస్తే.. ఈ స్టాక్ యార్డుల్లో హ్యాండ్లింగ్ చార్జీలు తక్కువగా ఉండటంతో ఎక్కువగా ఇక్కడే విక్రయాలు జరిగేవి. వీటిని విక్రయిస్తే అటు స్టీల్‌ప్లాంట్‌కు, ఇటు వినియోగదారులకు నష్టాలే తప్ప ఎలాంటి ఉపయోగంలేదు. ఈ మొత్తం ఆస్తుల మార్కెట్ విలువ రూ.476.18 కోట్లు ఉంటుందని అధికారులు లెక్కలు కట్టారు. నిరర్థక ఆస్తుల నెపంతో ఆస్తుల మానిటైజేషన్‌కు బోర్డు సూచనప్రాయంగా ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. మరోసారి ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుని కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేందుకు బోర్డు సమాయత్తమవుతున్నట్లు సమాచారం.

#### ఆదరిస్తే.., అద్భుతాలే కానీ..

ఇటీవలే కొంతమేర లాభాలతో పాటు రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేస్తూ స్టీల్‌ప్లాంట్ దూసుకుపోతోంది. సొంత గనులు కేటాయించి మూలధన సాయంచేస్తే ఉక్కు కర్మాగారం ఉరకలు వేసే అవకాశాలున్నా.. ఎన్‌డీఏ ప్రభుత్వం మాత్రం ప్రైవేటీకరణ వైపే మొగ్గు చూపుతుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్లాంటులో పూర్తి సామర్థ్యం మేరకు ఉక్కు ఉత్పత్తి చేయకుండా ఆస్తులను అమ్మడానికి ఆసక్తి చూపడంపైనా ఉద్యోగ, కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. స్థలాలు అమ్మితే విశాఖ ఉక్కు కష్టాలు తీరుతాయా అంటే ముడిసరుకు కొనుగోలు చేయడానికి, పేరుకుపోయిన అప్పులు తీర్చడానికి సైతం సరిపోవని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. జిందాల్ సంస్థతో ముడిసరుకు సరఫరాకు ఆర్థిక సాయానికి ఇటీవల ఒప్పందం కుదిరింది. ఆ మేరకు బీఎఫ్–3 ప్రారంభించినా, ముడిసరుకు సక్రమంగా అందక ఉత్పత్తి లక్ష్యం అందుకోలేకపోతోంది. నిత్యం మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌ల ద్వారా 21 వేల టన్నులు ఉత్పత్తి చేసే అవకాశమున్నా, 14 వేల టన్నులకే పరిమితమవుతోంది. ఎన్ఎండీసీ ద్వారా ప్లాంటుకు ప్రతిరోజూ 6 రేక్‌ల ఇనుప ఖనిజం అందాలి. నాలుగు రేక్‌లకు మించి అందించడంలేదు. ఇప్పుడిస్తున్న ఇనుప ఖనిజం కేవలం రెండు ఫర్నేస్‌లకు మాత్రమే సరిపోతోంది. బీఎఫ్–3 పరిస్థితి ఏంటనే దానిపై ఉక్కు మంత్రిత్వ శాఖ దృష్టిసారించకుండా ఆస్తుల్ని విక్రయించేసి.. స్టీల్‌ప్లాంట్‌ని మోడువారేలా చేసి.. ప్రైవేటీకరణ చేయాలన్న లక్ష్యంతోనే ఎన్‌డీఏ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈ విషయాలు తెలిసినా టీడీపీ, జనసేన పార్టీలు.. పొత్తు పార్టీ బీజేపీపై ఒత్తిడి తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నంత వరకూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని కదిలించేందుకు భయపడిన బీజేపీ.. ఇప్పుడు మాత్రం వేగంగా పావులు కదుపుతోంది.

## వేలాది మంది కార్మికుల జీవితాలతో చెలగాటమా..



### కాంగ్రెస్ పై కేటీఆర్ ఫైర్

తెలంగాణ నేలపై.. సింగరేణి గొంతు కోస్తున్న వేళ.. డిప్యూటీ సీఎం భట్టి గారికి బాధ లేదు..కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారికి రంది లేదు..తెలంగాణ ప్రజలపై ప్రేమ లేదు..సింగరేణి కార్మికులపై అభిమానం లేదు.. ఇద్దరికీ పట్టలేనంత సంతోషం..మాటల్లో చెప్పలేనంత ఆనందం.. చిరునవ్వులు చిందిస్తున్న ఈ చిత్రమే నిదర్శనమని ఆయన ట్విట్టర్ వేదికగా ఫైర్ అయ్యారు. వీరి కుమ్మక్కు కుట్రలకు నిలువెత్తు నిదర్శనం..వేలాది మంది కార్మికుల పొట్టగొట్టి..వందేళ్ల సంస్థ భవిష్యత్తును చీకట్లోకి నెట్టి..పూలబొకేలతో నిస్సిగ్గుగా ఫోటోలకు ఫోజులా..?సిరుల గనికి మరణశాసనం రాస్తూ%%% చిద్విలాసమా ?వేలాది మంది కార్మికుల జీవితాలతో చెలగాటమా ?ఈ "వేలం" వెర్రి నిర్ణయాల నుంచి.. తెలంగాణ ప్రజల అటెన్షన్ డైవర్షన్ చేసేందుకేనా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికెళ్లి ఈ ఫిరాయింపులు ? అని మండిపడ్డారు.ఆరునెలలైనా గ్యారెంటీలు అమలుచేయలేని.. కి రాగానే తెలంగాణగమైంది .మీ రెండు జాతీయ ని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకు వేసిన పార్టీలఅసమర్థత నుంచి తప్పించుకునేందుకేనా ఈ కుప్పిగంతులు అఓటు..తెలంగాణ జాతి ప్రయోజనాలకే గొడ్డలి పెట్టు..సంక్షేమానికి పాతరేసి. ఆగమైంది.బీజేపీ నీతి లేని నిర్ణయాల్లో కాంగ్రెస్ కూడా భా. అభివృద్ధిని పాతాళానికి తొక్కేసి..ఇద్దరూ ఆడుతున్న వికృతక్రీడ ఇది తొమ్మిదేళ్లు కంటికి రెప్పలా కాపాడిన.. తెలంగాణ సహజ సంపదను చెరబట్టినందుకు..కాంగ్రెస్, బీజేపీలను చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని ఎక్స్(ట్విట్టర్) వేదికగా మండిపడ్డారు.

## ఒకే విడతలో మొత్తం 2 లక్షల రూపాయలు రుణమాఫీ



రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు.. 2 లక్షల రూపాయల వరకు రైతు పంట రుణాలను మాఫీ చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. ఒకే విడతలో మొత్తం 2 లక్షల రూపాయలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు ఐదేళ్ల మధ్య కాలంలో తీసుకున్న 2లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేస్తామన్నారు. క్రాఫ్ లోన్ మాఫీ చేయడానికి 31వేల కోట్లు అవసరం అవుతుందన్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అనుకునే విధంగా సాగు రంగాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ హామీ ఇచ్చారు. కొండలు, గుట్టలు, వెంచర్లకు పంట పెట్టుబడి సాయం అందిస్తున్నారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. రైతు భరోసా పథకాన్ని పారదర్శకంగా అందించటానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తామన్నారు సీఎం రేవంత్. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసు రెడ్డి సభ్యులుగా ఉంటారన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సభలో చర్చించి.. నిర్ణయం తీసుకుని, జూలై 15లోపు నివేదిక అందిస్తామన్నారు.

## ప్రియాంకా గాంధీ కోసం బరిలోకి దిగనున్న మమతా బెనర్జీ..




తృణమూల్ కాంగ్రెస్, ఇండియా కూటమి మధ్య సంబంధాలు అంతా సక్రమంగా ఉన్నాయనే బలమైన సంకేతాలు పంపేందుకు మమతా బెనర్జీ సిద్ధం అవుతున్నారు. లోక్ సభ ఎన్నికల ముందు ఇండియా కూటమిలో భాగంగా ఉన్న టీఎంసీ, ఆ తర్వాత బెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేసింది. రాహుల్ గాంధీ ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచారు. అయితే, ఆయన వయనాడ్‌ని వదులుకుని రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా ఉండేందుకు ఇష్టపడ్డారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం వయనాడ్ నుంచి ప్రియాంకాగాంధీని బరిలోకి దించబోతోంది కాంగ్రెస్. అయితే ప్రియాంకాగాంధీ కోసం మమతా బెనర్జీ ఎన్నికల ప్రచారబరిలో నిలవబోతున్నారు. ప్రియాంకా తరుపున దీదీ వయనాడ్ నుంచి ప్రచారం చేయబోతున్నట్లు తెలుస్తోంది. మమతా బెనర్జీ, ప్రియాంకాగాంధీ కోసం ప్రచారం చేయనున్నట్లు టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లో ఇండియా కూటమి సమావేశంలో వారణాసి నుంచి ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నిలవాలనే ఆలోచన తెరపైకి వచ్చింది. 2019 నుంచి కాంగ్రెస్ మదిలో ఈ ఆలోచన ఉన్నప్పటికీ, ఇది సాధ్యం కాలేదు. ఈ ఎన్నికల్లో ప్రియాంకా ఎక్కడ నుంచి పోటీ చేయలేదు. ప్రస్తుతం వయనాడ్ సీటు రాహుల్ గాంధీ వదులుకోవడంతో ప్రియాంకా గాంధీ పోటీకి మార్గం సుగమం అయింది. వయనాడ్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ 3.6 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. పశ్చిమ బెంగాల్‌లోని 42 నియోజకవర్గాల్లో మమతా బెనర్జీ 29 స్థానాలను గెలుచుకుంది.

## కేజ్రీవాల్ వ్యవహారంలో ఈడీ తీరుపై మండిపడ్డ సునీత



న్యూఢిల్లీ, : ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వ్యవహరిస్తున్న తీరుపై ఆయన భార్య సునీత కేజ్రీవాల్ మండిపడ్డారు. అరవింద్ కేజ్రీవాల్.. మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ అన్నట్లుగా ఈడీ వ్యవహారశైలి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని నియంత అన్ని హద్దులను అతిక్రమించారంటూ ప్రధాని మోదీపై సునీత కేజ్రీవాల్ పరోక్ష విమర్శలు చేశారు. దక్షిణ ఢిల్లీలోని బోగల్‌లో విలేకర్లతో సునీతమాట్లాడారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు నిన్న ట్రయిల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ రోజు ఉదయం ఆదేశాలు అందాయి. దీంతో కేజ్రీవాల్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ ఇన్ ఇండియాగా అయిపోయారని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ అరెస్ట్ చేసింది. ఆ క్రమంలో ఆయనకు గురువారం ట్రయిల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరును రద్దు చేయాలంటూ ఈడీ.. ఢిల్లీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై వాదనలు విన్న ఢిల్లీ సుప్రీంకోర్టు.. తన నిర్ణయాన్ని మంగళవారం తెలియజేస్తానని తెలిపింది. ఈ నేపథ్యంలో ఈడీ వ్యవహారశైలిపై సునీత కేజ్రీవాల్ నిప్పులు చెరిగారు. మరోవైపు హర్యానా నుంచి ఢిల్లీకి మరిన్ని మంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆప్ మంత్రి అతిశీ దక్షిణ ఢిల్లీలోని బోగల్‌లో అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆ క్రమంలో ఆ దీక్షా శిబిరాన్ని శుక్రవారం సునీత కేజ్రీవాల్ సందర్శించారు.

## మరో రెండు పథకాలకు పేర్లను మారుస్తూ ఏపీ ప్రభుత్వ నిర్ణయం



ఆంధ్ర ప్రదేశ్ లో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు గత ప్రభుత్వం పెట్టిన పేర్లను తొలగిస్తోంది. 2014లో టీడీపీ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ కొన్నింటిని రద్దు చేశారు.కొన్నింటికి పేర్లు మార్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్ని శాఖలు, పథకాల్లో ప్రక్షాళన చేపట్టింది. ఇందులో భాగంగా మరో 2 పథకాల పేర్లను మార్పు చేసింది. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం, సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల పేర్లను బాలసంజీవనిగా పేరు మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఇప్పటికే జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల పథకాల పేర్లను పోస్ట్ మెట్రిక స్కాలర్‌షిప్ స్కీమ్‌గా మార్చేసిన విషయం తెలిసిందే.వృద్ధులు, వితంతువులకు అందజేస్తున్న వైఎస్సార్ పింఛన్ కానుకను ఎన్టీఆర్ భరోసాగా మార్చారు. జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన పథకాల పేర్లను పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌గా మార్చేశారు. వైఎస్సార్ కల్యాణ మస్తును చంద్రన్న పెళ్లి కానుకగా మార్పు చేశారు.

# ప్రాంతీయ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి నంబరు!

### ఎన్‌హెచ్ 161ఏఏ.. ప్రస్తుతానికి పనులకే..! ని ఇదే ఖరారు కావొచ్చు కూడా పాత అలైన్‌మెంట్ ప్రకారమే నిర్మాణం



హైదరాబాద్,: ప్రాంతీయ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణంలో ఒక్కో అడుగు ముందుకుపడుతోంది. రెండు నెలల్లో టెండర్లకు వెళ్లనుండగా.. అక్టోబరులో ఉత్తర భాగం పనులు మొదలుకానున్నాయి. నిర్మాణం ప్రారంభించేందుకు అనువుగా రహదారికి సాంకేతికంగా ఒక నంబరు (వర్కింగ్ టైటిల్) ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ).. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి నేషనల్ 'హైవే-161ఏఏ' సంఖ్యను కేటాయించింది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకూ సమాచారం ఇచ్చింది. ప్రస్తుతానికే కాక.. నిర్మాణం అనంతరం సైతం ఇదే నంబరు ఖరారు కావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి జాతీయ రహదారి నంబరును ఇస్తున్నామని కేంద్రం గతంలోనే చెప్పినా అమలుకు నోచుకోలేదు. దీనికి మార్గమధ్యంలోని విద్యుత్తు, టెలిఫోన్, నీటి పైప్‌లైన్లు (యుటిలిటీస్) తదితరాల తరలింపునకు చెల్లించాల్సిన రూ.363 కోట్లు, భూసేకరణ వాటా మంజూరు జాప్యం అడ్డంకిగా మారాయి. అయితే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో అపరిష్కృత అంశాలపై దృష్టిపెట్టింది. కేంద్రంతోనూ పలుసార్లు చర్చలు జరిపింది. అనంతరం యుటిలిటీ చార్జీలను కేంద్రమే భరిస్తామని హామీ ఇచ్చింది. భూ సేకరణ వాటాను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్రం.. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి నంబరు ఇస్తామని ప్రకటించింది. ఈలోగా లోక్‌సభ ఎన్నికలు రావడంతో జాప్యం జరిగింది. కాగా, ఆర్ఆర్ఆర్‌కు ఆగస్టులో టెండర్లు పిలిచే అవకాశం ఉందని మే నెలలోనే 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది.

### మార్పులు చేర్పులుండొచ్చు..

కేంద్రం సంసిద్ధంగా ఉన్న నేపథ్యంలో.. ఆర్ఆర్ఆర్‌కు ఉత్తర భాగానికి రాష్ట్రంలోని ఎన్‌హెచ్ఏఐ సంస్థ 161ఏఏ నంబరును తాత్కాలికంగా కేటాయించింది. తుది అనుమతి రానందున వర్కింగ్ టైటిల్ నంబరుగానే పరిగణించనున్నారు. నిర్మాణం పూర్తయ్యేలోగా మార్పుచేర్పులకూ అవకాశం లేకపోలేదని సమాచారం. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, జగదేవపూర్, ప్రజ్ఞాపూర్, గజ్వేల్, భువనగిరి మీదుగా చౌటుప్పల్ వరకు ఆరు ప్యాకేజీల్లో 161 కిలోమీటర్ల మేర సాగనుంది. దక్షిణ భాగం చౌటుప్పల్ నుంచి ఆమనగల్, షాద్‌నగర్, చేవెళ్ల మీదుగా సంగారెడ్డి వరకు (189 కిలోమీటర్లు) నిర్మాణం కానుంది. ముందుగా.. కేంద్రం ఉత్తర భాగానికి అనుమతిచ్చింది. ఇందులో 11 టోల్‌ప్లాజాలు, 11 ఇంటర్ చేంజ్‌లు, ఆరుచోట్ల విశ్రాంత ప్రదేశాలు ఏర్పాటు కానున్నాయి. దాదాపు 187 చిన్న, మధ్య, భారీ అండర్ పాస్‌లు, నాలుగు రోడ్ ఓవర్ బ్రిడ్జి, 27 పెద్ద, 80 చిన్న వారధులు, 404 బాక్స్ కల్వర్టులను నిర్మించాల్సి ఉంది.

### అదే అలైన్‌మెంట్

ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం అలైన్‌మెంట్‌లో మార్పులుంటాయని గతంలో ప్రచారం జరిగింది. అయితే, అదేమీ లేదని స్పష్టమైంది. వాస్తవానికి సంగారెడ్డి-చౌటుప్పల్ వరకు రహదారి మ్యాప్ గతంలోనే సిద్ధమైంది. 90 శాతం భూసేకరణ జరిగింది. నర్సాపూర్ దగ్గర అటవీ భూములు ఉండగా, యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి ప్రాంత ప్రజలు భూములు ఇచ్చేందుకు నిరాకరించారు. ఈ రెండుచోట్ల సేకరణ జాప్యమైంది. అదే సమయంలో కేంద్రం నిబంధనల మేరకు అలైన్‌మెంట్ మార్పునకూ అవకాశం లేదు. దీంతో రాయగిరి ప్రజలను ఒప్పించేందుకు అధికారులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. మరోవైపు ప్రాంతీయ రింగు రోడ్డు రెండు భాగాలు ఒకేలా నిర్మాణం కానున్నాయి. ఉత్తర భాగం పనులు మొదలుపెట్టే సమయానికి దక్షిణం వైపు అలైన్‌మెంట్, డీపీఆర్‌లను సిద్ధం చేసేలా అధికారులు కసరత్తు సాగిస్తున్నారు. మొత్తంగా మూడేళ్లలో అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో రాష్ట్రం ప్రభుత్వం ముందుకెళ్తోంది.

# పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తాం

### రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య, ఆహారశుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్



అమరావతి: పారిశ్రామిక వృద్ధిలో అత్యుత్తమ స్థానాన్ని పొందిన గుజరాత్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోను పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య, ఆహారశుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. గుజరాత్ తరహాలో మన రాష్ట్రంలో కూడా గిఫ్ట్ సిటీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆయన గురువారం సచివాలయంలో రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య, ఆహారశుద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి తరలివచ్చి పరిశ్రమలు స్థాపించేందుకు అనువైన వాతావరణం కల్పిస్తామన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

### ఎన్ఆర్ఐల సహకారంతో యువతకు ఉపాధి

రాష్ట్ర చిన్న, మధ్య సూక్ష్మ పరిశ్రమల, సెర్ప్, ఎన్ఆర్ఐ సంబంధాల శాఖ మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్ గురువారం రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్న పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. ఎన్ఆర్ఐల సహకారంతో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి, డ్వాక్రా గ్రూప్ మహిళలు పారిశ్రామికంగా ఎదుగుదలకు ఒక రోడ్ మ్యాప్‌ను త్వరలోనే రూపొందిస్తామని వివరించారు. తాను బాధ్యతలు స్వీకరించిన అనంతరం 20 ఆదర్శ మండలాలకు రూ.10లక్షలు చొప్పున నిధులు, ఎస్సీ, ఎస్టీ ఎస్‌హెచ్‌జీలకు అందుబాటులో ఉన్న నిధులతో వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ రెండు ఫైళ్లపై సంతకాలు చేసినట్లు మంత్రి శ్రీనివాస్ చెప్పారు.

### బీసీ స్టడీ సర్కిళ్లలో ఉచిత డీఎస్సీ కోచింగ్

రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిళ్లలో వెనకబడిన తరగతుల విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందించనున్నట్టు బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత, జౌళి శాఖల మంత్రి సంజీవిరెడ్డిగారి సవిత తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆమె మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. బీసీ స్టడీ సర్కిళ్ళలో ఉచిత డీఎస్సీ కోచింగ్, ఎన్టీఆర్ విదేశీ విద్య పథకంపై మొదటి, ద్వితీయ సంతకాలు చేశారు. వెనకబడిన తరగతుల్లోని నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఫైల్‌పై తొలి సంతకం చేసినట్టు సవిత తెలిపారు. 2014-19 లో ఉమ్మడి 13 జిల్లాలకు మంజూరు చేసిన బీసీ భవన్‌ల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. వారానికి ఒక్కసారైనా సచివాలయ ఉద్యోగులు, రాష్ట్ర ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సవిత ముఖ్య కార్యదర్శి సునీతతో కలిసి మూడో బ్లాకులోని లేపాక్షి ఎంపోరియంను సందర్శించారు.

# 'ఉక్కు'పాతర.. విశాఖ స్టీల్ ఆస్తుల అమ్మకాలు షురూ

### అధికారం చేపట్టిన 10 రోజుల్లోనే బుద్ధిచూపించిన ఎన్డీఏ సర్కార్ ప్లాంట్‌ను దివాలా సంస్థగా ముద్రవేసే ప్రయత్నం గత మార్చి 31కి రూ.4,979.15 కోట్ల ప్రతికూల నికర విలువ ఉన్నట్లు వెల్లడి మూలధనం సంక్షోభాన్ని అధిగమించే పేరుతో ఆస్తుల వేలానికి ఏర్పాట్లు విశాఖ స్టీల్ ఆస్తుల అమ్మకాలు షురూ



విశాఖపట్నం: ఓ వైపు కేంద్ర గనుల శాఖ మంత్రి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పట్లో జరగదని బాహాటంగా చెబుతుంటే.. మరోవైపు ప్లాంట్‌ని నిర్వీర్యంచేసే పనుల్ని చాపకింద నీరులా చేసుకుంటూపోతున్నారు. వర్కింగ్ క్యాపిటల్ కోసం విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆస్తులను అమ్మకానికి పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. అధికారం చేపట్టిన 10 రోజుల్లోనే ఎన్‌డీఏ సర్కారు.. స్టీల్‌ప్లాంటుపై 'ఉక్కు'పాదం మోపుతున్నట్టు తెలుస్తోంది. స్టీల్‌ప్లాంట్ ఆస్తులు విక్రయించి.. దివాలా సంస్థగా చూపించేందుకు కుయుక్తులు పన్నుతున్నట్లు పరిస్థితులను గమనిస్తే అర్థమవుతోంది. మూలధన సంక్షోభాన్ని అధిగమించే పేరుతో ఆస్తుల వేలానికి ఏర్పాట్లు చేయడాన్ని గమనిస్తే ఈ అభిప్రాయం బలపడుతోంది. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై నగరాల్లో ఉన్న ఖరీదైన భవనాలు, స్టాక్‌యార్డుల విక్రయానికి రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) బోర్డు ఆమోదం తెలిపి... తూతూ మంత్రంగా తుది అనుమతుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది.

### మూలధన సంక్షోభం పేరుతో..

స్టీల్‌ప్లాంట్ బయట నిరర్థకంగా ఉన్న ఆస్తుల అమ్మకానికి సంస్థ యాజమాన్యం రంగం సిద్ధంచేసుకుంటోంది. మూలధన సంక్షోభాన్ని అధిగమిస్తూ.. పూర్తిస్థాయి ప్లాంట్ నిర్వహణ కోసం సొంతంగా నిధులు సమకూర్చుకునేందుకే ఆస్తుల వేలం ప్రక్రియ షురూ చేసింది. ఇటు ప్రజలు.. అటు ఉద్యోగుల ఆందోళనలు.. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నిరసనలను ఎన్‌డీఏ ప్రభుత్వం ఏమాత్రం ఖాతరు చేయడంలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్‌ప్లాంట్ విక్రయించేందుకు ఉన్న అవకాశాలపైనే దృష్టిసారించింది. రెండ్రోజుల క్రితం కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పట్లో ఉండబోదని స్పష్టంచేశారు. అయినప్పటికీ ఎన్‌డీఏ ప్రభుత్వ చర్యలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ఉన్న ఆస్తులన్నింటినీ విక్రయించేసి.. ప్లాంట్ విలువను శూన్యం చేసేందుకు సిద్ధమవుతోంది. రైతులు, ప్రజలు త్యాగాలు చేసి.. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' నినాదంతో పోరాడి సాధించుకున్న పరిశ్రమ ప్రైవేటీకరణకు శతవిధాలా యత్నిస్తోంది. ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ స్తబ్దుగా ఉన్నా.. తాజాగా విశాఖ ఉక్కు స్థలాల అమ్మకాల వ్యవహారాన్ని మళ్లీ వేగవంతం చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడంతో ప్రైవేటీకరణకు కొంత బ్రేక్ పడింది. ఇప్పుడు ప్రభుత్వం మారిన వెంటనే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కు తగ్గడంలేదు. నిజానికి.. పరిశ్రమకు ప్రత్యేకంగా గనులు కేటాయించి, ఆర్థిక భరోసా కల్పించి కష్టాల నుంచి గట్టెక్కించొచ్చు. సెయిల్‌లో విలీనం చేయడం మరో పరిష్కారం అని తెలిసినా, కేంద్రం ఆ పని కూడా చేయడంలేదు. ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నా ప్రైవేటీకరణకే మొగ్గు చూపుతూ 'విశాఖ ఉక్కు' ఊపిరి తీసేలా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు తెరపైకి తెచ్చిన ఉక్కు స్థలాల అమ్మకం వ్యవహారాన్ని తాజాగా వేగవంతం చేశారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా ఉన్న ఆర్ఐఎన్ఎల్ ఆస్తుల వేలానికి సిద్ధమవుతోంది.

### బోర్డు సమావేశంలో వేలం అంశం!

ఇదిలా ఉంటే.. ఇటీవల జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆస్తుల విక్రయంపై ప్రధాన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా విశాఖ స్టీల్ మెటీరియల్స్ నిల్వచేయడానికి హైదరాబాద్, చెన్నైలలో స్టాక్‌యార్డుల ఏర్పాటుకోసం కొనుగోలు చేసిన భూములతో పాటు ముంబై, ఢిల్లీ సహా వివిధ ప్రాంతాల్లో ఉన్న భవనాల్ని విక్రయించే అంశాలపై చర్చించినట్లు సమాచారం. దక్షిణాది, పశ్చిమ రాష్ట్రాల స్టీల్ వినియోగదారుల అవసరాల్ని మూడు దశాబ్దాల కాలంగా హైదరాబాద్, చెన్నైలోని స్టాక్‌యార్డులు తీరుస్తున్నాయి. ఇతర మెట్రో ప్రాంతాలతో పోలిస్తే.. ఈ స్టాక్ యార్డుల్లో హ్యాండ్లింగ్ చార్జీలు తక్కువగా ఉండటంతో ఎక్కువగా ఇక్కడే విక్రయాలు జరిగేవి. వీటిని విక్రయిస్తే అటు స్టీల్‌ప్లాంట్‌కు, ఇటు వినియోగదారులకు నష్టాలే తప్ప ఎలాంటి ఉపయోగంలేదు. ఈ మొత్తం ఆస్తుల మార్కెట్ విలువ రూ.476.18 కోట్లు ఉంటుందని అధికారులు లెక్కలు కట్టారు. నిరర్థక ఆస్తుల నెపంతో ఆస్తుల మానిటైజేషన్‌కు బోర్డు సూచనప్రాయంగా ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. మరోసారి ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుని కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేందుకు బోర్డు సమాయత్తమవుతున్నట్లు సమాచారం.

### ఆదరిస్తే.., అద్భుతాలే కానీ..

ఇటీవలే కొంతమేర లాభాలతో పాటు రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేస్తూ స్టీల్‌ప్లాంట్ దూసుకుపోతోంది. సొంత గనులు కేటాయించి మూలధన సాయంచేస్తే ఉక్కు కర్మాగారం ఉరకలు వేసే అవకాశాలున్నా.. ఎన్‌డీఏ ప్రభుత్వం మాత్రం ప్రైవేటీకరణ వైపే మొగ్గు చూపుతుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్లాంటులో పూర్తి సామర్థ్యం మేరకు ఉక్కు ఉత్పత్తి చేయకుండా ఆస్తులను అమ్మడానికి ఆసక్తి చూపడంపైనా ఉద్యోగ, కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. స్థలాలు అమ్మితే విశాఖ ఉక్కు కష్టాలు తీరుతాయా అంటే ముడిసరుకు కొనుగోలు చేయడానికి, పేరుకుపోయిన అప్పులు తీర్చడానికి సైతం సరిపోవని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. జిందాల్ సంస్థతో ముడిసరుకు సరఫరాకు ఆర్థిక సాయానికి ఇటీవల ఒప్పందం కుదిరింది. ఆ మేరకు బీఎఫ్-3 ప్రారంభించినా, ముడిసరుకు సక్రమంగా అందక ఉత్పత్తి లక్ష్యం అందుకోలేకపోతోంది. నిత్యం మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌ల ద్వారా 21 వేల టన్నులు ఉత్పత్తి చేసే అవకాశమున్నా, 14 వేల టన్నులకే పరిమితమవుతోంది. ఎన్ఎండీసీ ద్వారా ప్లాంటుకు ప్రతిరోజూ 6 రేక్‌ల ఇనుప ఖనిజం అందాలి. నాలుగు రేక్‌లకు మించి అందించడంలేదు. ఇప్పుడిస్తున్న ఇనుప ఖనిజం కేవలం రెండు ఫర్నేస్‌లకు మాత్రమే సరిపోతోంది. బీఎఫ్-3 పరిస్థితి ఏంటనే దానిపై ఉక్కు మంత్రిత్వ శాఖ దృష్టిసారించకుండా ఆస్తుల్ని విక్రయించేసి.. స్టీల్‌ప్లాంట్‌ని మోడువారేలా చేసి.. ప్రైవేటీకరణ చేయాలన్న లక్ష్యంతోనే ఎన్‌డీఏ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈ విషయాలు తెలిసినా టీడీపీ, జనసేన పార్టీలు.. పొత్తు పార్టీ బీజేపీపై ఒత్తిడి తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నంత వరకూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని కదిలించేందుకు భయపడిన బీజేపీ.. ఇప్పుడు మాత్రం వేగంగా పావులు కదుపుతోంది.

